18వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం | శ్రీ సత్యసాయి

శుక్రవారం | 08 నవంబర్ 2024 | పేజీలు 14

# భూ సమస్యలు పరిష్కరించాలి..

## జిల్లా కలెక్టర్ టిఎస్. చేతన్



పుట్టపర్తి మేజర్ న్యూస్: ప్రజల నుండి వచ్చిన భూ సమస్యలపై అవగాహన పెంపొందించుకొని వాటిని సత్వరమే పరిష్కరించుటకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ టిఎస్. చేతన్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ ద్వారా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ విజయ సారథి లతో కలిసి ఆర్డీవోలు, తాసిల్దారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి గ్రామసభల నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీ లేదా రెవెన్యూ గ్రామానికి సంబంధించి గ్రామసభ షెడ్యూల్‌ను సిద్ధం చేయాలని, గ్రామ సచివాలయం లేదా వార్డు సెక్రటేరియట్ తదితర అనువైన స్థలాలను గుర్తించి ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు గ్రామ సభ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గ్రామస్థాయిలో స్వీకరించే సమస్యలను సంబంధిత తాసిల్దారులు, వీఆర్వోలు అవగాహన చేసుకుని వాటిని సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే సంబంధిత

మిగతా 2లో

- ప్రతి సర్టిఫికెట్ కు ఓ రేటు పెట్టి వసూలు చేస్తున్న వైనం
- వసూళ్లలో ముగ్గురు కీలక పాత్ర
- అపార్ తో మరింత కలిసొచ్చిన అవినీతి బాగోతం




- అందులో శానిటేషన్ విభాగానికి చెందిన ఓ వ్యక్తి కి అవినీతి మరక
- డెత్ సర్టిఫికెట్ రూ.2500,బర్త్ కు రూ.1500, అపార్ కు రూ 800 చొప్పున వసూళ్లు?

పెండింగ్ లో అపార దరఖాస్తులు 2000 పైగానే

## జనన మరణాల నమోదు శాఖలో

# భారీ అవినీతి

సార్... మా అబ్బాయి పేరు తప్పు పడింది... స్కూల్లో అయివార్లు పేరు సరిచేసుకుని సర్టిఫికెట్ ను తొందరగా తీసుకురామంటున్నారు. .. మీరు మా దరఖాస్తులు తీసుకొని ఓకే చేస్తే మా కష్టాలు తీర్చినవారవుతారు.. ఇది ధర్మవరం జనన మరణ శాఖలో ఇటీవల కొద్ది రోజులుగా విద్యార్థుల తల్లిదండ్రులు వేడుకుంటున్న తీరు.. ఆ తల్లిదండ్రుల అవసరాన్ని ఆసరాగా తీసుకున్న ఆ శాఖకు చెందిన కొందరు భారీ ఎత్తున వసూళ్ల పర్వానికి దిగినట్లు విశ్వసినీయ సమాచారం.



03

ధర్మవరం మేజర్ న్యూస్: తల్లిదండ్రుల నిస్సహాయతను గుర్తించిన ఆ శాఖలోని ముఖ్య అధికారిని తో పాటు శానిటేషన్ విభాగానికి చెందిన ఓ అధికారి, ఔట్సోర్సింగ్ ఉద్యోగిని ఏకమై వసుళ్ల పర్వానికి తెరలేపినట్లు మున్సిపాలిటీ వర్గాలే పేర్కొనడం చూస్తుంటే అక్కడ ఏ స్థాయిలో అవినీతి జరుగుతోందో చెప్పకనే తెలుస్తోంది. తమ అవసరం నిమిత్తం జనన మరణాల సర్టిఫికెట్ తో పాటు అపార్ సర్టిఫికెట్ కోసం భారీ ఎత్తున మున్సిపల్ కార్యాలయానికి చేరుకుంటున్నారు. అక్కడికి వెళ్లి సర్టిఫికెట్ కోసం అభ్యర్థి ఇస్తే వారం పడుతుంది పది రోజులు పడుతుందంటూ భయంతో చేయడం ఆనవాయితీగా మారుతుంది. ఇక్కడ ఆలస్యమవుతుందోనన్న భయంతో సర్టిఫికెట్ కోసం వెళ్లిన బాధితులు భారీ మొత్తంలో మూడుపులు చెల్లించి సకాలంలో సర్టిఫికెట్ పొందే పరిస్థితి ధర్మవరం మున్సిపాలిటీలో చోటు చేసుకుంటోంది. మామూలు ఇవ్వనిదే సమయానికి సర్టిఫికెట్ ఇవ్వకపోవడం వల్లే బాధితులు జేబులు ఖాళీ చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. సర్టిఫికెట్ స్థాయిని బట్టి వసూళ్ల పర్వానికి దిగినట్లు తెలుస్తోంది. జనన సర్టిఫికెట్ కోసం రూ.1500, మరణ సర్టిఫికెట్ కోసం రూ.2500, అపార్ సర్టిఫికెట్ తొందరగా పొందాలంటే రూ. 800 చెల్లించుకునే దుస్థితి ధర్మారం మున్సిపాలిటీలు ఏర్పడడం ఆందోళనకు గురి చేస్తోంది. ఇప్పటిదాకా వివిధ రూపాలలో 2000 పైగా దరఖాస్తులు పెండింగ్లో ఉన్నట్లు



## అర్హులందరూ ప్రభుత్వ పథకాలను

# సద్వినియోగం చేసుకోవాలి

### జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్

పుట్టపర్తి మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లాలో అర్హులు దీపం పథకం ద్వారా లబ్ధి పొందాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తెలిపారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో పాత్రికేయ సమావేశం నిర్వహించి లబ్ధిదారులు దీపం-2 పథకం ద్వారా లబ్ధి పొందుటకు ప్రభుత్వ నియమాలను వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం బీపీఎల్ తెల్ల రేషన్ కార్డు కలిగి ఆధార్ అనుసంధానం చేసుకున్న వినియోగదారులకు ప్రతి ఆర్థిక సంవత్సరానికి మూడు ఉచిత ఎల్పిజి గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేయుటకు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. శ్రీ సత్యసా జిల్లాలో మొత్తం 5, 72,517 గ్యాస్ కనెక్షన్లకి ఈ పథకం ద్వారా అర్హులందరూ లబ్ధి పొందుతున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గత నెల 31న ఈ పథకం ప్రారంభించబడిందన్నారు. జిల్లాలో దీపం-2 పథకాన్ని సక్రమంగా అమలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. గ్యాస్ బుక్ చేసుకున్న వాళ్లకి 24 గంటల నుండి 48 గంటల్లో గ్యాస్ సిలిండర్

మిగతా 3లో



03

## గంజాయి విక్రేతల ముఠాపై

# అనంత పోలీసుల ఉక్కుపాదం

ఒడిస్సా నుండి అనంతపురంకు అక్రమంగా తరలించి విక్రయిస్తున్న గంజాయి ముఠా గుట్టురట్టు.

11 మంది గంజాయి విక్రేతలను అరెస్టు చేసిన అనంతపురం నాల్గవ పట్టణ పోలీసులు.

ఇంకా అనేకమంది గాంజా విక్రయేతరులపై దర్యాప్తు కొనసాగింపు.

గాంజా వ్యాపారం చేసే వారు ఎంతటి వారైనా వదిలేది లేదు: జిల్లా ఎస్పీ పి.జగదీష్





## మూడు పువ్వులు ఆరు కాయలుగా

# కొనసాగుతున్న ఇసుక అక్రమ రవాణా

శింగనమల మండలంలో అక్రమ ఇసుక రవాణా మూడు పువ్వులు ఆరు కాయల్లాగా కొనసాగు తోందని మండలవాసులు పలువురు చర్చించు కుంటున్నారు. అవసరమైన వారికి ఉచిత ఇసుక రవాణా చేస్తామని ఓవైపు ప్రభుత్వం ఆదేశాలు ఇస్తున్న అలాంటివి మాకేమి పట్టవని హిటాచీలు, జేసీబీలు పెట్టి టిప్పర్లకు ఇసుకను నింపుకుని పలువురు లక్షలాది రూపాయలు ఆదాయం చేసుకుంటున్నారని పలు విమర్శలు గప్పుమంటున్నాయి.

చోద్యం చూస్తున్న అధికారులు..

హిటాచీ పెట్టు టిప్పర్‌కు ఇసుక కొట్టు

అబ్బా ఎవరు చూడలేదులేబ్బా అంతా రైట్ రైట్

శింగనమల, మేజర్ న్యూస్ : సాధారణంగా ప్రజలకు ఎదైనా అత్యవస రమైతే సమీప ప్రాంతంలో ఎద్దుల బండ్లు లేదా ట్రాక్టర్లకు మనుషులతో లోడు చేయించుకుని ఉచితంగా ఇసుక తీసుకపోవచ్చని ప్రభుత్వ ఆదేశాలున్నట్లు సమాచారం. అయితే కొంతమంది అత్యుత్సాహం చూపడంతో పాటు ప్రభుత్వం ఇసుక రీచ్ లు ప్రారంభిస్తే తమకు ఇక ఎటువం టి ఆదాయం వుండదని తెలుగు తమ్ముళ్ళు కొందరు ప్రభుత్వం రీచ్ ప్రారంభింకముందే తాము అక్రమ ఇసుక రవాణా చేసి డబ్బులు సంపాదించుకోవాలనే ఉద్దేశ్యంతో అక్రమ ఇసుక రవాణానే ఆదాయ వనరుగా మలుచుకున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్న ముఖ్య ప్రజాప్రతినిధులు నోరు మెదపక పోవ డంపై మండల వ్యాప్తంగా పలు విమర్శలు విన్పిస్తున్నాయి. మండలంలోని పి.జలాల పురం దగ్గర భారీగా హిటాచీలతో టిప్పర్లతో ఇసుక అక్రమ రవాణా జరుగుతోందనే విమర్శలు గుప్పుమంటున్నాయి. దీంతోపాటు గత రెండు రోజుల నుండి వీడియో సోషల్ మీడియాలో

మిగతా 2లో

# కొనసాగుతున్న టీడీపీ సభ్యత్వం



పామిడి, మేజర్ న్యూస్ పట్టణంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం జోరుగా కొనసాగు తోంది. స్థానిక 13వ వార్డులో గురువారం టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏ ఒక్క పార్టీ లోనూ లేని విధంగా టీడీపీలో మాత్రమే కార్యకర్తలకు బీమా ఉందన్నారు. టీడీపీ సభ్యత్వంతో కార్యకర్తల్లో ధీమా నెలకొందన్నారు. సభ్యత్వం వల్ల బీమాతో పాటు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చెన్నవరం మహబూబ్ బాషా, విభిన్న ప్రతిభావం తుల జిల్లా అధ్యక్షులు అప్పన్నగారి కుమార్, టీడీపీ పట్టణ అధ్యక్షులు బొమ్మా మోహనకృష్ణ, నాయకులు స్వామినాథెడ్డి, నారాయణస్వామి, పురుషోత్తం, ఐటీడీపీ ప్రతినిధి శివఅభిరాం తదితరులు పాల్గొన్నారు.

## ఎస్కెయులో జాతీయ క్యాన్సర్ అవగాహన వేడుకలు..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ యన్ ఎస్ ఎస్ యూనిట్ -1 ఆధ్వర్యం లో జాతీయ క్యాన్సర్ అవగాహన దినం నిర్వహించారు. ప్రతి నవంబర్ 7వ తేదిన నేషనల్ క్యాన్సర్ అవేర్నెస్ డే ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా యన్ ఎస్ ఎస్ యూనిట్ -1 వాలంటీర్ భారతి క్యాన్సర్ రావడానికి తగు కారణాలను, రేడియోథెరపీ లాంటి చికిత్స గురించి, క్యాన్సర్ రాకుండా వుండేడదుకు తగిన జాగ్రత్తలు ఎలా పాటించాలి మన దైనందిన జీవితం లో తీసుకోవాల్సిన ఆహార పదార్థాల గురించి, క్యాన్సర్ వల్ల కలిగా దుష్ప్రభావాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమానికి కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్. జి. సోమశేఖర్, యన్ ఎస్ ఎస్ పి ఓ సత్య సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలు పరిష్కరించాలి..

▸▸ మొదటి పేజీ తరువాయి

ఆర్డీవోలు కూడా క్షేత్రస్థాయిలో తాసిల్దారుల పనితీరుపై పర్యవేక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కువగా భూ సమస్యలు పదేపదే వస్తున్న కారణంగా వాటి పరిష్కారానికి రెవెన్యూ సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి ఆయా గ్రామాలలోని వీఆర్వోలదే ప్రధాన బాధ్యత ఉంటుందని తెలిపారు. వారంలో నాలుగు రోజులు ఆయా గ్రామాలలో తాసిల్దార్ నేతృత్వంలో గ్రామసభలు నిర్వహించాలని సోమవారాలు మరియు సాధారణ సెలవులు మినహా గ్రామ సభలు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ప్రజలు కూడా గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గ్రామ మండల స్థాయిలో సమస్యలు పరిష్కరించబడలేనివి మాత్రమే జిల్లా కేంద్రానికి ఫిర్యాదులు రావాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. వివిధ దినపత్రికలలో వచ్చిన ప్రతికూల వార్తలపై సంబంధిత శాఖ అధికారులు సమగ్ర సమాచారంతో ఎప్పటికప్పుడు రిజాండర్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ విషయంలో ఎలాంటి జాప్యం జరిగిన షోకాజు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. జన వనరుల శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని జిల్లాలో జరగనున్న సాగునీటి సంఘాల ఎన్నికలకు సంబంధించి పోలీస్ స్టేషన్ల వివరాలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.

# కొత్త వాటర్ ట్యాంకును నిర్మించండి

### కలెక్టర్ వినోద్ కుమార్ కు వినతి పత్రం అందజేసిన కూడేరు సర్పంచ్ లలితమ్మ



కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అందులో భాగంగా కూడేరు సర్పంచ్ లలితమ్మ మండల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కూడేరు మండల కేంద్రంలో తాగునీటికి ప్రధాన సమస్యగా ఉందని, పలు కాలనీవాసులు తాగునీటి కొరకు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు అని, వాటర్ స్టోరేజ్ కొరకు వెంటనే కొత్త ట్యాంక్ నిర్మాణం చేపట్టాలని కలెక్టర్ ని కోరారు.

## విద్యార్థులు మాదకద్రవ్యాలకు

# దూరంగా ఉండాలి

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గురువారం స్థానిక శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాల వినియోగంపై (యాంటీ డ్రగ్స్) పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుంతకల్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ హాజరై మాట్లాడారు. జీవితంలో విద్యార్థి దశ చాలా కీలకమైనదని, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తల్లిదండ్రుల కన్న కలలను సాకారం చేయాలన్నారు. విద్యార్థులు, యువత మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండారన్నారు. మత్తుకు అలవాటు పడి విలువైన నిండు జీవితాన్ని నాశనం చేసుకోవద్దని ఆయన సూచించారు .మత్తు పదార్థాలు సేవించడం వల్ల శారీరకంగా, మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటారని, యువత విద్యార్థులు గంజాయి తదితర మత్తు పదార్థాలు అలవాటు పడటం వలన మానసిక స్థితి సరిగా లేక నేరాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. మాదకద్రవ్యాల విషయంలో ఎంత పెద్దవారు ఉన్నా ఉపేక్షించలేదని హెచ్చరించారు. డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, డ్రగ్స్ వాడటం వల్ల సమాజంలో వచ్చే దుష్పరిణామాలు ఆరోగ్య సమస్యల గురించి ఆయన విద్యార్థులకు వివరించారు. కసాపురం పోలీస్ స్టేషన్ ఎస్.ఐ వెంకట స్వామి ప్రసంగిస్తూ మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్తు నాశనం అవుతుందని ,మాదకద్రవ్యాల నివారణకు సమిష్టిగా కృషి చేయాలని ,మాదకద్రవ్యాల



వినియోగం వల్ల యువత భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు మాదకద్రవ్యాల నివారణకు యువత కృషి చేయాలన్నారు. మాదకద్రవ్యాల తో యువత జీవితం నాశనం చేస్తాయని, వాటి ని వాడకం వల్ల సమాజంలో వచ్చే దుష్పరిణామాలు, ఆరోగ్యకర సమస్యల గురించి విద్యార్థులకు ఆయన వివరించారు. కళాశాల డైరెక్టర్ పి గోపాల్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత అన్నారు. యువత ఎంతో బంగారు భవిష్యత్తు ఉండవలసిన వారు కొంతమంది చెడు మార్గాల వైపు ఆకర్షితులవుతున్నారని, మత్తుకు అలవాటు పడి గంజాయి వంటి వాటిని అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకోవద్దని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ పి గోపి, బసెట్టి క్రిష్ణయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు శివయ్య, నాగార్జున, అధ్యాపకులు వెంకటసుబ్బమ్మ, చంద్రన్న, చంద్రశేఖర్ భారతి పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలతో జీవితం నాశనం : సీఐ యుగంధర్



పామిడి, మేజర్ న్యూస్ : మాదక ద్రవ్యాలతో జీవితం నాశనమవుతుం దని సీఐ యుగంధర్ పేర్కొన్నారు. పట్టణంలోని ఆదర్శ పాఠశాలలో గురువారం విద్యార్థులకు మాదక ద్రవ్యాల నిర్మూ లణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సురక్షిత మైన వాతావరణంలో విద్యార్థులు తమ చదువులు కొనసాగించాలన్నారు. బాధ్యతా యుతమైన పౌరులుగా విద్యార్థులు ఎదగాలన్నారు. విద్యార్థులలో చైతన్యం రావాల న్నారు. మాదక ద్రవ్యాల వ్యాపారానికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందన్నారు. డ్రగ్స్ వాడకాన్ని అరికట్టేందుకు యువత కృషి చేయాలన్నారు. డ్రగ్స్ వినియోగంకు విద్యార్థులు, యువత దూరంగా ఉండాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పీఈటీ నరేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమంను సద్వినియోగం చేసుకోండి

### కూడేరు ఇంచార్జి తహశీల్దార్ మహబూబ్ బాషా

కూడేరు, మేజర్ న్యూస్ : ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం ఈ నెల 24వ తేదీన బూత్ లెవెల్ అధికార పోలింగ్ కేంద్రం నందు నిర్వహిస్తున్నట్లు గురువారం ఇన్చార్జి తహసిల్దార్ మహబూబ్బాషా తెలిపారు, కొత్తగా ఓటర్ నమోదు చేసుకొనుటకు మరియు తొలగించుకొనుటకు, ఓటర్ కార్డ్ నందు సవరణ కొరకు, మరియు ఒకే నియోజకవర్గంలో వేరే పోలింగ్ కేంద్రమునకు ఓటు మార్చుకొనుటకు దరఖాస్తులు స్వీకరిస్తారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నమోదు చేసుకోవచ్చు. 01/01/2025 నాటికి 18 సంవత్సరాలు పూర్తి అయిన యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మూడు పువ్వులు ఆరుకాయలుగా కొనసాగుతున్న ఇసుక అక్రమ రవాణా

▸▸ మొదటి పేజీ తరువాయి



వైరల్ అవడంతో పాటు తెగ చెక్కర్లు కొడుతోం దని పలువురు చర్చించు కుంటున్నారు. హీటాచీతో టిప్పర్లకు ఇసుక వేయడం చుట్టూ పచ్చటి పొలాలమధ్యన ఇసుక భారీగా తరలిపోతుంది. వంకలు, వాగులు, చెరువులు,కుంటలే కాదు ప్రభుత్వ భూములలోనైనా ఇసుకుంటే చాలు మాకేది కాదు అనర్హం అంటూ ఇసుకను తోడేస్తున్నారు.ప్రభుత్వం సూచనలు సైతం పట్టించుకోకుండా ఇష్టానుసారంగా ఇసుక తోడేస్తున్న సంబంధిత అధికారులు ఎవరు అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై మండల ప్రజలు,రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ గ్రామస్థులే కొన్ని టిప్పర్లను,జేసిబీలను,హిటాచీలను అడ్డుకున్నట్లు తెలియజేస్తున్నారు. అయితే ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి అక్రమ ఇసుక రవాణా పై తగు చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.లేకపోతే వ్యవసాయ బోరుబావులు ఎండిపోయి తాము తీవ్రంగా నష్టపోయే ప్రమాదం వుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోండి

పామిడి, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలో రూడ్ సెట్ సంస్థ ఇస్తున్న జర్దోసి మగ్గం వర్క్, కంప్యూటర్ టాలీ ఉచిత శిక్షణను గ్రామీణ ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ తేజోత్స్న గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 13వ తేదీ నుంచి 30 రోజుల పాటు ఉచిత భోజనం, వసతి సౌకర్యంతో ఈ శిక్షణ ఇస్తున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ విజయలక్ష్మి తెలిపారు. మరిన్ని వివరాలకు 9618876060, 8309915577 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

## రైఫిల్ షూటింగ్‌లో విజయం సాధించిన విద్యార్థికి అభినందన..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : కోర్ట్ రోడ్ లోని శ్రీ చైతన్య పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న వీ.తీక్షన్ సాయి అనే విద్యార్థి అండర్ 14 విభాగం లో రాజమండ్రిలో జరిగిన స్టేట్ లెవెల్ రైఫిల్ షూటింగ్ పోటీలలో తృతీయ బహుమతిని సాధించాడు. గెలుపొందిన విద్యార్థి ని ఏజీఎం సుబ్బారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు ఇంతటి విజయాన్ని సాధించిన విద్యార్థి కృషికి కారణమైన తల్లిదండ్రులని ఉపాధ్యాయులను ప్రశంసలతో అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ తబస్సుమ్, ఏ.ఓ గోపాల్ డీన్లు అప్పలనాయుడు సిరాజుద్దీన్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# మోటర్లు, కేబుళ్ల దొంగ అరెస్ట్

### రూ.1లక్ష90వేలు విలువ చేసే మోటర్లు, పైపులు, కేబుల్ వైర్లు స్వాధీనం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలో గత కొన్ని నెలలుగా వివిధ గ్రామాలలో చోరీకి గురవుతున్న మోటర్లు, కేబుల్ వైర్లు, పైపులు, స్టార్టర్లు పెట్టెలు దొంగతనం అవుతున్నట్లు ఫిర్యాదు రావడంతో వాటిపై తమ సిబ్బంది తో నిఘా పెట్టడం జరిగిందని ఎస్ఐ శివ తెలిపారు. కాలువపల్లి గ్రామానికి చెందిన దూదేకుల అన్వర్ భాష ఈ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తమకు వచ్చిన సమాచారం మేరకు, తమ పోలీస్ సిబ్బంది నిఘా వేయగా అతనే దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలిసిందన్నారు. నిన్నటి రోజు దూదేకుల అన్వర్ భాషను అరెస్ట్ చేసి అతనిపై మూడు కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. అతని నుండి నాలుగు మోటర్లు, పైపులు, స్టార్టర్ పెట్టే ను, 230మీటర్ల కేబుల్ వైరు స్వాధీనం చేసుకున్నామని, వాటి విలువ సుమారు 1లక్ష 90 వేల రూపాయలు ఉంటుందని, ఇతనిపై కేసులు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు ఎస్ఐ శివ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రామదాసు, హెడ్ కానిస్టేబుల్స్ బాల నరసింహులు, మల్లికార్జున, కానిస్టేబుల్స్ ముక్కన్న, నాగరాజు, నాగభూషణ, రవి తదితరులు ఉన్నారన్నారు.

## గంజాయి విక్రేతల ముఠాపై
# అనంత పోలీసుల ఉక్కుపాదం

**20 కిలోల గంజాయి, కారు, 2 బైకులు, 11 సెల్ ఫోన్లు, రూ. 2,500/- నగదు స్వాధీనం.**

**జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు మీడియాకు వివరాలు వెల్లడించిన అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి..**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : దిలీప్ బంక, వయస్సు 25 సం., కొరపాట్ జిల్లా, ఒడిస్సా రాష్ట్రం, సాకే వినయ్ కుమార్ @ తలకాయ @ విన్ని, వయస్సు 26 సం., నవోదయ కాలనీ, అనంతపురం, సయ్యద్ జబ్బర్ @ దుబ్బీ, వయస్సు 23 సం., డ్రైవర్స్ కాలనీ, అనంతపురం, యం.రమేష్ @ రమ్మి, వయస్సు 21 సం., మారుతీ నగర్, అనంతపురం, సి.భాస్కర్, వయస్సు 21 సం., కసాపురం రోడ్డు, గుంతకల్లు, పప్పూరు జయరాం, వయస్సు 19 సం., తపోవనం, అనంతపురం, సురేష్ బాబు, వయస్సు 25 సం., నందమూరినగర్, అనంతపురం, అహ్మద్ ఫర్హన్, వయస్సు 18 సం., రాణినగర్, అనంతపురం, అప్పేచెర్ల మహేంద్ర @ మహి, వయస్సు 19 సం., రాణినగర్, అనంతపురం,చవిటీ ప్రదీప్, వయస్సు 23 సం., గుత్తి రోడ్డు, అనంతపురం, తిమ్మాపురం ఇమామ్ బాషా, వయస్సు 21 సం., జనశక్తినగర్, అనంతపురం నిందితులను అరెస్టు చేసినట్లు అదనపు ఎస్పీ రమణ మూర్తి వెల్లడించారు. వారి నుంచి 20 కిలోల గంజాయి, కారు, 2 బైకులు, 11 సెల్ ఫోన్లు, రూ. 2,500/- నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.జిల్లాలో గాంజ పై ప్రత్యేక నిఘా వుంచిన జిల్లా ఎస్పీ మొత్తం గాంజా డొంక లాగడానికి ప్రత్యేక పోలీసు బృందాలను రంగంలోకి దింపారు. ఇందులో భాగంగా, అనంత జిల్లాలోకి గాంజా రావడంలో దిలీప్ బంక కీలక నిందితుడు. ఆంధ్ర– ఒడిస్సా సరిహద్దుల్లోని గ్రామానికి చెందిన ఇతను ఆ ప్రాంతంలో పండించిన గంజాయిని తక్కువ ధరలకు కొనుగోలు చేయడం... ఆ సరుకును ఆల్టో కారులో అక్రమంగా అనంతపురంకు తరలిస్తాడు. కిలో గంజాయి రూ. 5 వేలు ప్రకారంగా ఈ ముఠాలోని మిగితా నిందితులకు విక్రయిస్తున్నాడు. ఇందులో ఇటీవల అరెస్టయిన వజ్రకరూరు మండలం తట్రకల్లు నేతాజీ పాత్ర కీలకంగా ఉంటోంది. దిలీప్ బంకతోను మరియు ప్రస్తుతం అరెస్టయిన మిగితా నిందితులతో నేతాజీకి మంచి సంబంధాలు ఉన్నాయి. ఈ అక్రమ గంజాయి వ్యవహారం నేతాజీ వల్లనే బాగా కొనసాగుతోన్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. దిలీప్ బంకతో కొనుగోలు చేసిన గంజాయిని మిగితా 10 మంది నిందితులు వేర్వేరుగా అనంతపురం పట్టణం మరియు జిల్లాలోని మిగితా ప్రాంతాలకు విక్రయిస్తున్నారు. గంజాయిని చిన్న చిన్న పాకెట్లుగా మార్చుకుని అధిక ధరలకు అమ్ముతున్నారు. 20 గ్రాముల పాకెట్ ను రూ. 500 ప్రకారం అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. దీనివల్ల యువత, కళాశాల విద్యార్థులు చెడిపోతున్నారు. ఆరోగ్యాలు నాశనం చేసుకుంటున్నారు. ఈనేపథ్యంలో జిల్లా ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించి సరఫరాదారులు, విక్రేతలపైనే కాకుండా గంజాయి వినియోగదారులపై కూడా చర్యలు తీసుకుంటున్నారు. గంజాయి సేవించే అలవాటు ఉన్న కొందరు విద్యార్థులను గుర్తించి ఇటీవలే వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మొదటి తప్పుగా హెచ్చరించి పంపారు. మళ్లీ అదే పంథా కొనసాగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సూచించారు. **అరెస్టు వివరాలు :** గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా వేయాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలు జారీ చేశారు. అనంతపురం డీఎస్పీ వి.శ్రీనివాసరావు పర్యవేక్షణలో స్థానిక నాల్గవ పట్టణ సి.ఐ కనుమూరి సాయినాథ్ ఆధ్వర్యంలో సిబ్బంది ప్రత్యేక బృందంగా ఏర్పడి ప్రత్యేక నిఘా వేశారు. పక్కా రాబడిన సమాచారంతో ఈ 11 మంది ముఠాను అరెస్టు చేశారు. ఈ దర్యాప్తు లో ఉన్న పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభినందించారు.

## జనన మరణాల నమోదు శాఖలో భారీ అవినీతి

మొదటి పేజీ తరువాయి

మున్సిపాలిటీ వర్గాల ద్వారా తెలుస్తోంది. ప్రధాన కారణం వీరంతా మామూలు ఇచ్చుకోకపోవడం వల్లే పెండింగ్లో ఉంచారంటూ పలువురు బాధితులు ఆవేదన వ్యక్తం చేసే పరిస్థితి ఏర్పడుతోంది.

**వసూళ్లలో ముగ్గురిదీ కీలక పాత్రే..**

మున్సిపాలిటీలోని జననం మరణాల శాఖలో అవినీతి బాగోతం ఈనాటిది కాదు. ఆ శాఖలో ఎవరు బాధ్యతలు తీసుకున్న ప్రతి సర్టిఫికెట్ స్థాయిని బట్టి వసూలు చేసే సంస్కృతి నేటికీ నెలకొంటుంది. ప్రస్తుతం ఆ శాఖ అవినీతిలో ముగ్గురు కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలుస్తోంది. ఆ శాఖ చెందిన ప్రధాన అధికారినితోపాటు, ఆ శాఖకు సంబంధంలేని శానిటేషన్ విభాగానికి చెందిన ఓ అధికారి, మరో ఔట్సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న మరో వ్యక్తి ఏకమై పట్టణవాసులనుండి ముక్కు పిండి వసూలు చేస్తున్నారన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఎవరైనా చనిపోయినప్పుడు సర్టిఫికెట్ కావాలంటే రూ.2500, జన్మిస్తే రూ.2500, ప్రస్తుతం ఇబ్బందికరంగా మారిన అపార్ సర్టిఫికెట్ పొందాలన్నా ఒక్కో బాధిత విద్యార్థి నుంచి రూ.800 వసూలు చేస్తున్నట్లు బాధిత వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ లెక్కన ప్రతినెల లక్షలాది రూపాయలు వసూలు చేసి నింపాదిగా పంపకాలు చేసుకుంటున్నట్లు సమాచారం.

**అవినీతి ఎలా జరుగుతుందంటే..**

మున్సిపాలిటీలోని జనన మరణాల శాఖలో ఎవరైనా జన్మించిన దురదృష్టవసాత్తు మరణించిన సర్టిఫికెట్ ఎంతో అవసరం. దీంతో సచివాలయం ద్వారా వేసుకోవడం జనన మరణాల శాఖకు వెళ్లి నేరుగా సర్టిఫికెట్ తీసుకోవడమో లేదా అక్కడ ఒకే చేయించుకొని తిరిగి సచివాలయంలో లేదా మీ సేవలో సర్టిఫికెట్ పొందే అవకాశం ఉంటుంది. ఎక్కడ దరఖాస్తు చేసుకున్న ఒకే చేయించడమే ప్రధాన సమస్య. తమ అవసరం నిమిత్తం తొందరగా కావాలనే అడగగానే మొదట ఆ ముగ్గురు నుంచి వచ్చే పదం వారం లేదా పది రోజులు అంటున్నారు... అయితే ఆ సర్టిఫికెట్ అత్యవసరం కావడంతో ఎలాగైనా తొందరగా కావాలని ప్రాధేయపడడం మళ్ళీ కలవమని చెప్పడం అలా కలవగానే భారీ ఎత్తున దరఖాస్తులు పేరుకుపోయాయి... అ దరఖాస్తుల్లో మీది చెక్ చేసి తొందరగా ఇవ్వాలను కుంటే కష్టపడాల్సి వస్తుందని అంటుంటారు. మీరు పని చేసి పెడితే మీరు అడిగినంత మొత్తం ఇచ్చుకుంటానని అలా చెప్పగానే ఆగమేఘాలపైన దరఖాస్తు కేబుల్ పైన ఉంటుంది. అంతే క్షణాల్లో ఆ దరఖాస్తు కూడా ఒకే జరగడం బాధితుల చేతుల్లోకి సర్టిఫికెట్ కూడా వెళ్లడం జరుగుతుంటుంది. మామూల్లు తీసుకున్నారన్న విషయం తెలియక కొందరు , తెలిసినా ఇవ్వడానికి చేతిలో చిల్లగవ్వ లేక మరికొందరు సర్టిఫికెట్ కోసం ఎప్పుడొస్తుందా అన్న ఎదురుచూపులు చూస్తుండడంతో దాదాపు 2000 పైగా దరఖాస్తులు ఇప్పటికీ కార్యాలయంలో మూలుగు తున్నట్లు తెలుస్తోంది.

**అన్నీ తానై వ్యవహరిస్తున్న ఆ శాఖకు సంబంధం లేని వ్యక్తి..**

ఆ శాఖకు ఆ శాఖకు ఎటువంటి సంబంధం లేని వ్యక్తి అన్ని తానై వ్యవహరిస్తున్నారన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. వివిధ పనులు, సర్టిఫికెట్స్ కోసం జనన మరణ కార్యాలయానికి వచ్చే పేదల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ దురుసుగా ప్రవర్తిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని పట్టణ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్టిఫికెట్ కోసం వెళ్లే బాధితులు మొదట ఆ శానిటేషన్ అధికారిని సంప్రదించాలి. లేదంటే వారికి కష్టాలు తప్పవు. ఆ అధికారిని కాదని ప్రవర్తిస్తే సర్టిఫికెట్ పొందాలంటే నానా ఇక్కట్లు పడక తప్పదని పలువురు పేర్కొనడం చూస్తుంటే ఆ అధికారి ఏ స్థాయిలో అక్కడ చాలా మని చేస్తున్నాడో చెప్పకనే తెలుస్తోంది. జనన మరణాల శాఖలో జరుగుతున్న అవినీతిని విచారించి చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కమిషనర్ పై ఎంతైనా ఉంది.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని
# తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్

**ప్రజల ఆరోగ్య సమస్యల పట్ల జాగ్రత్త వహించండి**

**ఆసుపత్రి నందు శానిటేషన్ పట్ల జాగ్రత్తలు తీసుకోండి : జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్**



కుడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మండలంలోని ప్రజలు ఆరోగ్య సమస్యలతో నిత్యం వస్తుంటారు ఎక్కడా కూడా నిర్లక్ష్యంహించకుండా ఎప్పటికప్పుడు ప్రజల ఆరోగ్య పరిస్థితిలో పట్ల జాగ్రత్త వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అలాగే ఆసుపత్రి నందు గర్భిణీ బాలింతలు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ముఖ్యంగా గర్భిణీ బాలింతలలో రక్తహీనత బీపీ షుగర్ లాంటి సమస్యలను అధిగమించాలని స్థానిక గ్రామపంచాయతీలలో భారత్ ఆయుష్మాన్ భవ సెంటర్ ద్వారా ఎప్పటికప్పుడు గర్భిణీ బాలింతల ఆరోగ్య సమస్యలను తెలుసుకొని వారి ఆరోగ్యం పట్ల సమస్యలు తలెత్తకుండా జాగ్రత్త వహించాలని నిత్యం పరవేక్షిస్తూ మహిళలు గర్భిణీ బాలింతల సమయంలో ఎలాంటి పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండగలరు అనే వాటిపై అవగాహన కల్పిస్తూ వైద్య పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీనారాయణ, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలను
# ప్రశ్నిస్తే అరెస్టులా?

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ అసమర్ధ పాలనను, వైఫల్యాల ను ప్రశ్నిస్తున్న వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలపై అక్రమ కేసులు, అరెస్టులు చేసి బెదిరింపులు పాల్పడితరా, అక్రమ కేసులకు భయపడేది లేదని అనంతపురం జిల్లా వైసీపీ అధ్యక్షులు అనంత వెంకటరామి రెడ్డి పేర్కొన్నారు. గురువారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలు అవుతోందని, ఇది మంచి ప్రభుత్వం అని ప్రచారం చేసుకుంటూ ప్రజాకంతక పాలన అందిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ అసమర్ధతను ప్రశ్నిస్తుంటే వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతూ థర్డ్ డిగ్రీ ఉపయోగిస్తున్నారని తెలిపారు. ప్రతిపక్షంలో ఉండగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మాట్లాడిన వీడియోలతో సోషల్ మీడియా ద్వారా ప్రశ్నిస్తుంటే గొంతునొక్కుతున్నారని విమర్శించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 41 ఎ నోటీసులు ఇచ్చి వివరణ తీసుకోవాలని, కానీ సుప్రీం ఆదేశాలను కూడా ఉల్లంఘిస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తకు 41 ఎ నోటీసులు ఇచ్చి వదిలేసిన కారణంగా కడపలో ఎస్పీ హర్షవర్ధన్రాజును గంటల వ్యవధిలో బదిలీ చేశారని తెలిపారు. ఇది ముమ్మాటికీ ఐపీఎస్లను, ఐఏఎస్లను బ్లాక్ మెయిల్ చేయడమేనని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే చాలు అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేస్తామంటే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో నాయకులు పార్టీ శ్రేణులకు తోడుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఏ వైసీపీ నాయకుడు, కార్యకర్త కూడా అధైర్యపడొద్దని.. వైఎస్ జగన్మోహన్రెడ్డి, పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

# అర్హులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మొదటి పేజీ తరువాయి

డెలివరీ చేపడుతుందని, అలాగే డెలివరీ చేసిన సిలిండర్ కి మాత్రమే సబ్సిడీ మొత్తం జమ చేయబడుతుందని తెలిపారు. ఒక కుటుంబానికి ఒక వినియోగదారుకు మాత్రమే లబ్ది చేకూర్తుందన్నారు. ముఖ్యంగా తెలుపు ఏపివై, అన్నపూర్ణ కార్డులు పనిచేసే విధంగా ఉండవలెనని అలా లేనియెడల సబ్సిడీ వారి ఖాతాలో జమ కాదని తెలిపారు. లబ్దిదారులు తమ ఆధార్ నెంబర్ ను సరిచేసుకొని ఉండవలెనని సూచించారు. తెలుపు రేషన్ కార్డులు కలిగిన వారికి గ్యాస్ కనెక్షన్ క్రియాశీలకంగా ఉన్న ప్రతి ఒక లబ్దిదారునికి దీపం పథకం వర్తిస్తుందన్నారు. అలాగే వినియోగ దారుడికి ఏ బ్యాంకు అకౌంట్ నందు సబ్సిడీ మొత్తం జమ కావాలో ఆ ఖాతా నంబర్ ను ఆ బ్యాంకుకు వెళ్లి రీసీడ్ చేయించుకోవాలని తెలిపారు. అలా జరగని పక్షంలో పాత బ్యాంకు ఖాతా ఉంటే దానికే సబ్సిడీ మొత్తం జమ చేపడుతుందని తెలిపారు. సబ్సిడీ వివరాలు కొరకు ఫోన్ నంబర్లను సంబంధిత బ్యాంక్ మరియు గ్యాస్ ఏజెన్సీలలో మార్పుకోవాల్సిందిగా తెలిపారు. గ్యాస్ కనెక్షన్ పొందే క్రమంలో ఏవైనా సందేహాలు ఉంటే కలెక్టర్ కార్యాలయంలోని పౌరసరఫరాల శాఖ అధికారిని సంప్రదించ వచ్చునని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డీఎస్ఓ వంశీకృష్ణారెడ్డి, ప్రశాంతి గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధి రాజీవ్ పాల్గొన్నారు.

## పట్టణంలో రోడ్ల అభివృద్ధికి
## రూ.కోటి 90 లక్షల ఉపాధి నిధులు మంజూరు

**సాయినగర్ లో రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పెద్ద ఎత్తున నిధులు ఖర్చు పెడుతున్నట్లు, ఇందులో భాగంగా పట్టణం లో రోడ్ల నిర్మాణ పనులకు రూ. కోటి 90 లక్షల ఉపాధి నిధులు మంజూరు అయినట్లు తెదేపా మండల కన్వీనర్ ఎన్. విజయ భాస్కర్, పట్టణ అధ్యక్షులు ఎం.రాంజినేయులు, మాజీ వైస్ ఎంపీపీ పెద్దకొట్ల రాజేష్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవినేని పురుషోత్తం, పార్టీ మండల కార్యదర్శి జంగడి గోవిందు తెలిపారు. పట్టణంలోని సాయినగర్ కాలనీలో గురువారం వారు స్థానిక తెదేపా శ్రేణులతో కలిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజలు నిర్వహించి పనులు ప్రారంభించారు. తొలుత పట్టణం లోని రహదారుల నిర్మాణాలకు పెద్దఎత్తున నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆయన సోదరులు పయ్యావుల శ్రీనివాసులు కు స్థానిక పార్టీ నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ పెద్దకొట్ల రాజేష్ 110 బూత్ ఇంచార్జి పల్లా నరసింహులు, బీరే శేఖర్ కాలని తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతగా,సకాలంలో పూర్తి చేయాలని అధికారులు, గుత్తేదారులకు సూచించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న రోడ్డు నిర్మాణ పనులను వచ్చే సంక్రాంతి పండగ లోపు పూర్తి చేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. గత ఐదేళ్ల వైకాపా పాలనలో వైయస్ జగన్ అభివృద్ధిని గాలికి వదిలేశారని, దెబ్బ తిన్న రహదారుల్లో కనీసం తట్టెడు మట్టి కూడా వేయలేదని నాయకులు విమర్శించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రహదారుల అభివృద్ధి తో పాటు రోడ్ల మరమ్మత్తు పనులపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఇంజనీర్ రవిచంద్ర, పార్టీ నాయకులు ప్యారం కేశవానంద, చల్లా భగవాన్, వార్డు సభ్యులు వేల్పుల వాసు, మీనుగ పెద్దన్న, మాజీ ఎం పి టి సి సుంకన్న కుంట్రాక్టర్ భాషా, జన సైనికులు పాల్గొన్నారు.

## ఉచిత డీఎస్సీ శిక్షణకు దరఖాస్తు చేసుకున్న ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 10న పరీక్ష

### జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి కుష్బూ కొఠారి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వము సాంఘిక సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖల ద్వారా నిరుపేద ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఉచిత వసతి, ఉచిత భోజనాది సదుపాయాలతో డీఎస్సీ శిక్షణ కోసం దరఖాస్తు చేసుకున్న ఎస్సీ ,ఎస్టీ అభ్యర్థులకు ఈనెల వదిన జిల్లాలో ఎంపిక చేసిన వివిధ ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి కుష్బూ కొఠారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష ద్వారా ఉచిత శిక్షణకు ఎంపికయ్యే విద్యార్థులకు పేరు ప్రఖ్యాతలు గడించిన ప్రైవేటు శిక్షణ సంస్థలను గుర్తించి వాటి ద్వారా శిక్షణ ఇప్పించనున్నట్లు, అర్హులైన అభ్యర్థులు సంబంధిత పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ కూడా నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. నమోదు చేసుకున్న అభ్యర్థులకు 10న పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి వెళ్లేటప్పుడు రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, ఫోటో ఆధారిత ధ్రువీకరణ పత్రం అనగా ఆధార్, పాన్, ఓటర్ ఐడెంటిటీ, పాసుపోర్టు తమ వెంట తీసుకెళ్లాలని తెలిపారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్లను https://jnanabhumi.ap.gov.in ద్వారా డౌన్లోడ్ చేసుకుకొనుటకు ఆప్షన్స్ ఇవ్వడమైనదని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఎటువంటి ఎలక్ట్రానిక్ ఉపకరణాలను తీసుకొని వెళ్ళరాద న్నారు. పరీక్షకు హాజరైన అభ్యర్థి వెంట సంబంధిత హాల్ టికెట్, ఫోటో ఐడెంటిటీ కార్డు, మరియు పెన్ మాత్రమే తీసుకువెళ్లాలని తెలిపారు. నమోదు చేసుకున్న ప్రతి అభ్యర్థి తప్పకుండా ఈ స్క్రీనింగ్ టెస్ట్ కు హాజరు కావాలని డిడి తెలిపారు. అభ్యర్థుల సందేహాల నివృత్తి కొరకు (ఎగ్జామినేషన్ సెంటర్లకు సంబంధించి) సెల్ నెంబర్లు : 9440027718, 9963296433 కు సంప్రదించాలని డిడి తెలిపారు.



## సీఎం చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే రాజు

**మడకశిర, మేజర్ న్యూస్:** విజయవాడలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని గురువారం శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. తొలుతగా సీఎం చంద్రబాబు నాయుడుకి ఆయన శాలువా కప్పి వెంకటేశ్వర స్వామి ప్రతిమను అందజేశారు. అనంతరం కలియుగ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో భక్తులకు సేవ చేసే భాగ్యం కల్పించినందుకు చంద్రబాబు నాయుడుకి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపాధ్యాయులకు 'శిక్ష'ణ..!!

### ప్రపంచ బ్యాంకు నిధుల కోసం వెంపర్లాట..

- వ్యతిరేకత వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు..
- సనేమీరా అంటున్న విద్యాశాఖ..
- పలు సవరణలతో కూడిన డిమాండ్లను ముందుంచుతున్న ఉపాధ్యాయ సంఘాలు..
- ఎఫ్ ఎల్ ఎన్.. హెచ్ఎం లకు లీడర్షిప్ ట్రైనింగ్ పై చర్చోపచర్చలు..



ఎఫ్ఎల్ఎన్ శిక్షణా తరగతులు

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** ప్రభుత్వాల రహస్య అజెండా పుణ్యమా అని విద్యాశాఖ ప్రమాణాలు దెబ్బతిని సంవత్సరాలు గడుస్తోంది. తరగతి గదుల్లో విద్యార్థులకు పాఠాలను బోధించాల్సిన ఉపాధ్యాయులను ఇతరత్రా కార్యక్రమాలతో పాటు వివిధ పేర్లు చెప్పి శిక్షణ తరగతులు నిర్వహించడం, ఆధార్, అపర్ అంటూ ఉపాధ్యాయులను తరగతి గదులకు దూరం చేస్తున్న వ్యవహారం సర్వత్ర విమర్శలకు తావిస్తోంది. చేప పిల్లకు ఈత తరగతులు నిర్వహిస్తే ఎంత విడ్డూరంగా ఉంటుందో.. ఉపాధ్యా యులకు నాయకత్వ లక్షణాలు, పాఠాలు ఎలా బోధించాలి.. వెనకబడిన విద్యార్థు లను ఎలా తీర్చిదిద్దాలి వంటి అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహించడం అంతకుమించి విడ్డూరంగా ఉందని విద్యావేత్తలు అంటున్నారు. అసలు విషయానికొస్తే... గత ఐదు సంవత్సరాలుగా ఉపాధ్యాయులు అదనపు వ్యవహారాలతో తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నా రు. తాజాగా ఈ సంవత్సరం నాలుగో తేదీ నుండి 9వ తేదీ వరకు ఆరు రోజులపాటు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు బుక్కరాయసముద్రంలోని కళాశాలలో ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణ తరగతులు, ప్రధానోపాధ్యాయులకు అనంతపురం శివారు లోని ఎరా పాఠశాలలో నాయకత్వ లక్షణాలు రెసిడెన్షియల్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే బోధనతోపాటు వివిధ పనులతో తలమునకులైన ఉపాధ్యాయులకు ఈ శిక్షణా తరగతులు నిజంగానే ఓ శిక్షగా మారాయిని ఉపాధ్యాయ లోకం కోడై కూస్తున్నా.. పట్టించుకునే నాధుడే కరవయ్యాడు.


ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సిరాజుద్దీన్

### ప్రపంచ బ్యాంక్ నిధుల కోసం వెంపర్లాట..

రాష్ట్రంలో విద్యావ్యవస్థను ప్రపంచ బ్యాంకు వద్ద తాకట్టుపెట్టి సాల్ట్ అనే పథకం ద్వారా దాదాపు 2700 కోట్ల రూపాయలను అప్పుగా తీసుకొచ్చారు. అప్పు తెచ్చారు కాబట్టి తప్పనిసరిగా 2026 వరకు ప్రపంచ బ్యాంకు నిబంధనలనే గుదిబండను ఉపాధ్యాయులు మోయక తప్పని దుస్థితి. ఇక రెసిడెన్షియల్ శిక్షణ విషయంలో ఉపాధ్యాయులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ఉపాధ్యాయులు..

ఉదయం 5:30 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు యోగ మొదలు శిక్షణ, కల్చరల్, ఫిజికల్ యాక్టివిటీస్ వరకు ఉపాధ్యాయులను పీల్చి పిప్పి చేస్తున్నారు. కనీసం వారి వయసు సహకరిస్తుందా అన్న ఆలోచన కాదు కాదు ఇంగితం కూడా లేకుండా నిర్బంధ శిక్షణ తరగతులు నిర్వహించడాన్ని ఉపాధ్యాయులు తీవ్రంగా ఆక్షేపిస్తున్నారు.

### సనేమీరా అంటున్న విద్యాశాఖ..

నిర్బంధ శిక్షణ పేరుతో ఉపాధ్యాయులను శిక్షించడం తగదని ఉపాధ్యాయ లోకం గగ్గోలు పెడుతున్నా విద్య శాఖ అధికారులు సనేమిరా అంటున్నారు. టెక్నాలజీ కొత్త పుంతలు తొక్కుతున్న ప్రస్తుత తరుణంలో ఉపాధ్యాయులను రెసిడెన్షియల్ శిక్షణ పేరిట ఒత్తిడికి గురి చేయడం ఏమిటని ఉపాధ్యాయులతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా ప్రభుత్వ తీరును తూర్పార పడుతున్నారు.

> **చేప పిల్లకు ఈత తరగతులు నిర్వహిస్తే ఎంత విడ్డూరంగా ఉంటుందో..!! ఉపాధ్యాయుల కు నాయకత్వ లక్షణాలు.. పాఠాలు ఎలా బోధించాలి.. వెనకబడిన విద్యార్థులను ఎలా తీర్చిదిద్దాలి వంటి అంశాలపై శిక్షణా తరగతులు నిర్వహించడం అంతకు మించి విడ్డూరంగా ఉంది.**

### పలు సవరణలతో కూడిన డిమాండ్లను ముందు ఉంచుతున్న ఉపాధ్యాయ సంఘాలు..

ప్రపంచ బ్యాంక్ నిబంధనలు తప్పక పాటించాల్సిన తరుణంలో ఉపాధ్యాయ సంఘాల నేతలు ప్రత్యామ్నాయా లను అన్వేషిస్తున్నారు. అందులో భాగంగా కఠిన నిబంధనలను పక్కనపెట్టి పలు సవరణ లతో కూడిన డిమాండ్లను అమలు చేస్తూ శిక్షణ తరగతులు నిర్వహించాలని పట్టు బడుతున్నారు. ఏదేమై నా.. విద్యాశాఖ అవసరానికి మించి ఎఫ్ఎల్ఎన్, నాయకత్వ లక్షణాల నిర్బంధ శిక్షణాతరగతులపై టీచర్స్సర్కిల్స్లోచర్చోపచర్చలు జరుగుతున్నాయి.

### ఏపీటీఎఫ్ సవరణలను పరిగణలోకి తీసుకోవాలి..

#### ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సిరాజుద్దీన్..

ఉపాధ్యాయులను తీవ్ర ఇబ్బందులకు మానసిక వేదనకు గురి చేస్తున్న శిక్షణా తరగతుల విషయంలో ఏపీటీఎఫ్ సవరణలను పరిగణలోకి తీసుకోవాలని ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సిరాజుద్దీన్ అన్నారు. ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్లకు లీడర్షిప్ క్వాలిటీస్ మీద జరుగుతున్న ట్రైనింగ్ నాన్ రెసిడెన్షియల్ మోడ్లో జరపాలి. అదే విధంగా సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు జరుగుతున్న ఎఫ్ఎల్ఎన్ శిక్షణ నాన్ రెసిడెన్షియల్ మోడ్లో మండల స్థాయి లేదా డివిజన్ స్థాయి లేదా అదే జిల్లాలో నిర్వహించాలి. శిక్షణకు హాజరైన ఉపాధ్యాయులకు టీఏ, డిఏలు చెల్లించాలి. వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఉపాధ్యాయులకు గర్భిణీ, పాలిచ్చు తల్లులుగా ఉన్న ఉపాధ్యాయినులకు ఈ ట్రైనింగ్ నుంచి మినహాయింపునివ్వాలి.

### ప్రాణాలు పోతున్న కనికరం లేదా..

#### గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డెగావత్ రవీంద్రనాథ్..


గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డెగావత్ రవీంద్రనాథ్

ఒత్తిడిని తాళలేక ఉపాధ్యాయులు ప్రాణాలు కోల్పోతున్న కనికరం లేదా అని గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డెగావత్ రవీంద్రనాథ్ ప్రశ్నించారు. ఏ శాఖలో లేని ప్రయోగాలు విద్య శాఖలోని ఎందుకు అమలు చేస్తున్నారు. ఇలాంటి శిక్షణా తరగతుల వల్ల విద్యార్థులకు, విద్యాశాఖకు ఉపయోగం లేకపోయిన ప్పటికీ ప్రభుత్వం మొండి వైఖరితో ముందుకెళుతోంది. ఒత్తిడి తాళలేకనే గుండెపోటు మరణాలు జరుగుతున్నాయి. ప్రభుత్వాలు పునరాలోచించి పాఠశాలకు ఉపయోగపడే విధంగా నిర్ణయాలు తీసుకోవాలి. రెసిడెన్షియల్ పద్ధతిలో శిక్షణ ఇప్పించడం దండగ.

## నిర్లక్ష్యం వీడకపోతే.. నేనే ఫీల్డ్‌లోకి దిగాల్సి వస్తుంది



- అధికారుల తీరుపై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ఫైర్
- 18వ డివిజన్‌లో మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమం
- రోడ్లను ఇష్టానుసారం ఆక్రమిస్తే సమస్యలు రాకుండా ఎలా ఉంటాయి
- ఆర్కేనగర్‌లో కల్వర్ట్ నిర్మించకపోవడంపై ఎమ్మెల్యే అసంతృప్తి
- టవర్ క్లాక్ వద్ద మున్సిపల్ కాంప్లెక్స్‌లో చెత్తా చెదారంపై ఆగ్రహం

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** గత ఐదేళ్లుగా ఉన్న నిర్లక్ష్యమే.. ఇప్పటికీ అధికారుల్లో కనిపిస్తోందని.. మీరు ఆ నిర్లక్ష్యం వీడకపోతే నేనే ఫీల్డ్ లోకి దిగి పని చేయాల్సి ఉంటుందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హెచ్చరించారు. మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా ఇవాళ ఆయన 18వ డివిజన్‌లో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, ఇతర అధికారు లతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పర్యటించారు. ఉదయం 7 గంటల నుంచి ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ముఖ్యంగా డ్రైనేజీ, వీధిలైట్లు, రోడ్ల సమస్యల గురించి ప్రజలు వివరించారు. కనీసం డ్రైనేజీలు కూడా శుభ్రం చేయలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గతంలో 35 అడుగులకు పైగా ఉన్న రోడ్లు నేడు 20అడుగులకు కుచించుకపోయాయని.. ఇలా ఆక్రమణలు ఉంటే డ్రైనేజీలు, రోడ్ల పరిస్థితి ఏంటని అసంతృప్తి వ్యక్తం చేశారు. మరోవైపు ఆర్.కె నగర్ లో నెల క్రితం చిన్న కల్వర్టు నిర్మించమని చెప్తే.. అధికారులు ఇప్పటివరకు పని చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు ఇలాగే నిర్లక్ష్యంగా ఉంటే నేనే ఫీల్డ్ లోకి దిగి పని చేయాల్సి ఉంటుందని ఎమ్మెల్యే హెచ్చరించారు. మరోవైపు టవర్ క్లాక్ వద్ద ఉన్న మున్సిపల్ కాంప్లెక్స్ లో చెత్తాచెదారంపై ఎమ్మెల్యే తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరం నడిబొడ్డున ఇంత విలువైన మున్సిపల్ కాంప్లెక్స్ లో చెత్తాచెదారం, మద్యం బాటిళ్లు ఉండటం ఏంటని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే వీటన్నిటిని శుభ్రం చేయించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గాజుల ఆదెన్న, టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్, మాజీ కార్పొరేటర్ సరిపూటి రమణ, మాజీ కో ఆప్షన్ మెంబర్ మున్వర్, టిడిపి సీనియర్ నాయకుడు మణికంఠ బాబు, మైనార్టీ నాయకుడు తాజుద్దీన్, రాయలసీమ బలిజ సంఘం యువజన అధ్యక్షుడు తొండపునాటి రమేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు ముస్తాక్, హసీనా, సికిందర్, తమ్మినేని శ్రీవర్ధన్, రామ్మోహన్ చౌదరి, తలారి అంజి, సిరిశాల రాంబాబు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ను కలసిన ఎమ్మెల్యే రాజు



మడకశిర,మేజర్ న్యూస్: ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ను గురువారం స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు రాష్ట్ర సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనకు రాజు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం వెంకటేశ్వర స్వామి ప్రతిమను ఆయనకు రాజు అందజేశారు.. టిటిడి బోర్డు పాలకమండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్యే రాజుకు పవన్ కళ్యాణ్ అభినందనలు తెలిపారు.

# పీఏబీఆర్ డ్యాం సామర్థ్యం పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశాలు ఇవ్వడం అభినందనీయం

**– సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్**



అనంతపురం మేజర్ న్యూస్ : పిఏబీఆర్ డ్యాం సామర్థ్యం పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులతో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ సమీక్షించి ఆదేశాలు ఇవ్వడం అభినందనీయమని సిపిఐ జిల్లా సమితి తరఫున అభినందనలు తెలుపుతున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ తుంగభద్ర ప్రాజెక్ట్ ఎగువ కాలవ (టిబీ పీ హెచ్ ఎల్ సి) పరిధిలోని పీఏబీఆర్ (పెన్న అహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్) 11 టీఎంసీలు కాగా ప్రస్తుతం ఐదు టీఎంసీల నీటిని మాత్రమే నిల్వ చేస్తున్నారన్నారు. ఉరవకొండ, బెలుగుప్ప, కూడేరు మండలంలోని వివిధ గ్రామాల పరిధిలో సుమారు 3,026 వేల భూసేకరణ చేయాల్సి ఉందన్నారు. భూసేకరణకు సంబంధించిన నివేదిక వెంటనే తయారుచేసి ఉత్తర్వులు ఇవ్వడం రైతులలో ఆనందోత్సవాలు వెల్లి విరిసిందన్నారు. గతంలో బిందు తుంపర సేద్యం కింద పీఏబీఆర్ కుడి ఎడమల కాలవ కింద 55 వేల ఎకరాలు సాగు చేసుకోవడానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు రూ.898 కోట్ల 60 లక్షలు కేటాయించడం జరిగిందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ , అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ , యుద్ధ ప్రాతిపదికన మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేయాలని ఆయన జిల్లా కమ్యూనిస్టు పార్టీ తరఫున విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా ఆచార్య ఎన్జీరంగా 124వ జయంతి కార్యక్రమం



శింగనమల(నార్పల)మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గంలోని నార్పల మండలం సిద్ధరాచర్ల గ్రామపంచాయతీ గొల్లపల్లి గ్రామంలోని ఆర్డిటి స్కూలు ఆవరణంలో సర్పంచ్ సాకే రామాంజనేయులు, ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ కృషి విజ్ఞాన కేంద్రం వారు సంయుక్తంగా ఆచార్య ఎన్జీరంగా 124వ జయంతి కార్యక్రమంని గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య ఎన్జీరంగా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ మల్లేశ్వరి, హార్టికల్చర్ సైంటిస్ట్ త్రికాల మాధవి, హోమ్ సైన్స్ సైంటిస్ట్ సుధారాణి పాల్గొన్నారు. ఆచార్య ఎన్జీరంగా చిత్రపటానికి పూలమాలలు వేసి వారు ఘనంగా నివాళులర్పించారు.ఈ ఈసందర్భంగా సర్పంచ్ సాకే రామాంజనేయులు మాట్లాడుతూ కేవికే రెడ్డిపల్లి కేంద్రం ద్వారా మన గ్రామ పంచాయతీలోని గ్రామాలకు వ్యవసాయ రంగంలో చాలా సహకారం అందించడం సంతోషకరమని తెలియజేశారు. అనంతరం రైతులకు కలుపు తీత కుర్పీకట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శంకర్ యాదవ్, హార్టికల్చర్ అసిస్టెంట్ కుపెంద్ర, కేవీకే సహాయకులు సందీప్, నాగప్ప, హనుమంతు, కల్పన,ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# 9న ఏపీ ప్రభుత్వ ఉద్యోగ సంఘం ఉమ్మడి అనంత జిల్లా కార్యవర్గ ఎన్నికలు

**– జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగులు తరలి రావాలని పిలుపు**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీజీఇఏ) ఉమ్మడి అనంతపురం జిల్లా కార్యవర్గ ఎన్నికలు ఈనెల 9న నగరంలోని ఉపాధ్యాయ భవనంలో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా కన్వీనర్లు జూపల్లి రమణ కుమార్, విజయ భాస్కర్ రెడ్డి లు తెలిపారు. గురువారం నగరంలో నిర్వహించిన జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం సమావేశంలో వారు మాట్లాడుతూ నూతన కార్యవర్గ ఎంపిక కోసం జరిగే ఎన్నికలకు ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్ష , కార్యదర్శులు శ్రీకాంత్ రాజు, జి ఆస్కార రావు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. జిల్లాలో, రాష్ట్రంలోని ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం పాత సంఘాల మూస ధోరణిలో కాకుండా ఒక వినూత్నమైన పద్ధతిలో ప్రశ్నించే ధోరణితో నూతన నాయకులతో ఆస్కార రావు, శ్రీకాంత్ రాజు నాయకత్వంలో ముందుకు వెళ్లడానికి సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ఉమ్మడి అనంతపురం జిల్లా లోని అన్ని ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న వివిధ క్యాడర్ల ఉద్యోగులందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# క్యాన్సర్ నివారణకు స్క్రీనింగ్ ముఖ్యం : డిఎంహెచ్ఓ



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జాతీయ క్యాన్సర్ అవగాహన కార్యక్రమంలో భాగంగా ఈ రోజు క్యాన్సర్ పై విజయం-స్క్రీనింతో సాధ్యం అనే నినాదంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుంచి తెలుగు తల్లి విగ్రహం , తిరిగి కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమాన్ని జెండా ఊపి లాంచనంగా ప్రారంభించిన అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబీ దేవి మాట్లాడుతూ ఇప్పుడున్న మొత్తం క్యాన్సర్లలో రొమ్ము క్యాన్సరు, గర్భాశయం ముఖద్వారా క్యాన్సరు, నోటి క్యాన్సర్ దాదాపు 34% ఉన్నాయని ఒక అంచనా. ఇవన్నీ కూడా ప్రాథమిక దశలోనే గృహ సందర్శన చేసి 30 సంవత్సరములు పైబడిన ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తూ స్క్రీనింగ్ కార్యక్రమం నిర్వహించి తద్వారా అనుమానిత క్యాన్సర్ లక్షణాలు ఉన్నవారిని చికిత్సల కోసం ప్రివెంటివ్ ఆంకాలజీ యూనిట్ ప్రభుత్వ మెడికల్ కళాశాలకు పంపించి చికిత్సలు అందించడం జరుగుతుంది. కావున ప్రజలందరూ ఈనెల 14వ తారీకున ప్రభుత్వం లాంఛనంగా నిర్వహించే గృహ సందర్శనలో ప్రజలందరూ భాగస్వాములై క్యాన్సర్ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని తెలియజేయడమైనది. ( అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల్లో ఈ ర్యాలీ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యక్రమం నిర్వహణ అధికారి డాక్టర్ జి నారాయణస్వామి సెకండరీ హెల్త్ సర్వీసెస్ డాక్టర్ పాల్ రవికుమార్ , ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం నోడల్ ఆఫీసర్ డాక్టర్ సుజాత, ప్రివెంటివ్ ఆంకాలజీ మెడికల్ కళాశాల యూనిట్ ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ మధుసూదన్ డాక్టర్ నిహారిక, డాక్టర్ సుమన, కమ్యూనిటీ మెడిసిన్ పీజీలు డాక్టర్లు సునీల్ ,శ్రీహర్ష, మోనిక,మనీషా, రోనాల్డో, గీతాంజలి, రేడియో డయాగ్నసిస్ డాక్టర్ ప్రశాంతి, ఈఎన్టి వైద్యులు హెచ్వోడి డాక్టర్ రాజేష్, డిపిఎమ్ఓ రవి, డి యంఒ ఓబులు,డెమో త్యాగరాజ్, డిప్యూటీ హెచ్ఈ ఓ. గంగాధర్ ,ఎన్ సి డి స్టాఫ్ ప్రేమ్ బాబు అంజి, టొబాకో సోషల్ వర్కర్ శ్రీరాములు కిషోర్ మౌనిక ,డి ఈ ఐ సి మేనేజర్ డి రజిత మరియు సిబ్బంది వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఏఎన్ఎంలు ఆశాలు నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో విశ్వసనీయత పెంచుతాం

**– సౌరవిద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు రైతులు సహకరించాలి**

**– విద్యుత్ వల్లే అభివృద్ధి సాధ్యం మంత్రి సవిత**



గోరంట్ల, మేజర్ న్యూస్ : రైతులకు, పరిశ్రమలకు, గృహ అవసరాలకు నాణ్యమైన విద్యుత్‌ను అందజేసి విద్యుత్ సరఫరాలో విశ్వసనీయత పెంచుతామని రాష్ట్ర బిసి సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత, హిందూపురం పార్లమెంటు సభ్యులు బికె పార్థసారథులు అన్నారు. మండల పరిధిలోని బూదిలి పంచాయతీ బి గొల్లపల్లి వద్ద ట్రాన్స్‌మిషన్ కార్పోరేషన్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రూ.78.98కోట్లతో 220/133 విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవానికి వారివురు విచ్చేయడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా అనేక సబ్ స్టేషన్ల ప్రారంభోత్సవం, సబ్ స్టేషన్ల ఏర్పాటుకు శిలాఫలకాల ఆవిష్కరణను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వర్చువల్ కార్యక్రమం ద్వారా ప్రారంభించగా అందులో భాగంగానే బి గొల్లపల్లి వద్ద నిర్మించిన సబ్‌స్టేషన్‌ను కూడా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శిలాఫలకాన్ని మంత్రి సవితమ్మ ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ పార్థసారథి మాట్లాడుతు అనంతపురం జిల్లాలో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు పుష్కలంగా అవకాశాలు ఉన్నాయన్నారు. ఇందుకోసం రైతులు సోలార్ ఏర్పాటుకు అవసరమైన భూమిని, నీటిని ఇచ్చుటకు ముందుకు వచ్చి సహకరించాలని, ఆయన రైతులను కోరారు. ప్రతి ఏకరాకు సంవత్సరానికి రూ.35వేలు చెల్లించడం జరుగుతుందని, 10ఎకరాలు ఉన్న రైతు సాగు చేస్తే సాగులో నష్టపోతున్నాడే కాని, ఆదాయం పొందడం లేదని, సోలార్ ఏర్పాటుకు ఇస్తే ఏటా రూ.3లక్షల50వేలను ఎటువంటి ఖర్చులు లేకుండా పొందవచ్చునని రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. మండలంలో నాలెడ్జ్ హబ్‌లో 8844ఎకరాలు భూమి ఉందని, అలాగే మండల వ్యాప్తంగా ప్రభుత్వ భూమి ఎక్కువగా ఉందని, ఈ భూములలో అనేక పరిశ్రమలను ఏర్పాటు చేసే అవకాశం ఉన్నందున అందుకు అవసరమైన విద్యుత్‌ను ఉద్పాదక చేయుటకు రైతులు సహకరించాలని తద్వారా మన బ్రతుకులు, మన పిల్లల భవిష్యత్తు బాగుంటుందన్నారు. భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా విద్యుత్ రంగంలో సంస్కరణలు ప్రవేశపెట్టిన మొదటి వ్యక్తి మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని, విద్యుత్ కోతలతో కొట్టుమిట్టాడుతున్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను సంస్కరణల నుండి కొరత విద్యుత్ నుండి మిగులు విద్యుత్‌కు మార్చిన వ్యక్తి చంద్రబాబు నాయుడు అని మంత్రి సవితమ్మ అన్నారు. నేడు రూ.600కోట్లతో అనేక సబ్ స్టేషన్లను ప్రారంభిస్తున్నామని 2018లో మంజూరైన గొల్లపల్లి సబ్ స్టేషన్ నేడు పూర్తి చేసుకోవడం జరిగిందని, చిలమత్తూరు, గోరంట్ల, పుట్టపర్తి మండలాల్లో ఉన్న రైతులకు, పరిశ్రమలకు నాణ్యమైన విద్యుత్‌ను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేతన్, ఆర్డీఓ స్వర్ణ, తహశీల్దారు మారుతిప్రసాద్, ఎంపిడిఓ నరేంద్ర, తేదేపా జిల్లా కార్యదర్శి దేవా నరసింహప్ప, మండల కన్వీనర్ సోమశేఖర్, పట్టణ అధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డి, వార్డు మెంబర్ నాగరాజు, ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి, బాలకృష్ణచౌదరి, నరేశ్, నిడుమామిడి, ఉత్తమ్‌రెడ్డి, బొబ్బిలిరామ్మోహన్, ఉమర్‌ఖాన్, లక్ష్మిపతి, వెంకటరెడ్డి, సర్పంచ్ రామాంజినేయులు, కన్నారెడ్డి, చెన్నారెడ్డి, తిప్పారెడ్డి, సుధాకర్‌రెడ్డి, సుబ్రహ్మణ్యం, శ్రీధర్, పాలసముద్రం మనోహర్, బెల్లాలచెరువు చంద్రతో పాటు జిల్లా, ల విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ప్రపంచ నవజాత శిశు సంరక్షణ దినోత్సవం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి త్వరిత చికిత్స కేంద్రము నందు రాష్ట్రీయ బాల స్వస్థ ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా కార్యక్రమ జిల్లా పర్యవేక్షణ అధికారి డాక్టర్ నారాయణ స్వామి ఆధ్వర్యంలో పుష్పగిరి కంటి ఆసుత్రి కడప వారి సహకారం తో బరువు తక్కువగా పుట్టిన, నెలలు నిండక ముందే పుట్టిన పిల్లలు, మరియు గుండె లోపం, రక్తహీనత ఇతర వ్యాధులతో బాధపడుతున్న పిల్లలను సమీకరించి వారికి కంటి రెటీనా పరీక్షలను 'రెడ్ కామ్' అనే పరికరంతో స్క్రీన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 27 మంది పిల్లలను పరీక్షించగా ,అందులో 11 మంది పిల్లలకు సమస్య ఉన్నట్టు గుర్తించారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ నవజాత శిశు సంరక్షణ ముఖ్య అతిథి అయిన అనంతపురం జిల్లా సీనియర్ సివిల్ జడ్జి శ్రీ శివప్రసాద్ యాదవ్ కంటి రెట్టిన స్క్రీనింగ్ పరీక్షలను సందర్శించి జిల్లాలో ఈ డిఈఐసి నందు పుట్టుకతో లోపాలు గల పిల్లలకు ఇస్తున్న సర్వీసెస్ గురించి అడిగి తెలుసుకుని సిబ్బందిని అభినందించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబీదేవి, సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కెఎస్ఎస్ వెంకటేశ్వర రావు డి సి హెచ్ ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్, ఆర్ ఎం ఓ డాక్టర్ హేమలత, డాక్టర్ సంజీవప్ప,చిన్న పిల్లల వైద్య నిపుణురాలు డా. శ్రీవిద్య, కంటి పరీక్షా నిపుణురాలు జ్ఞాన ప్రసన్న, మేనేజర్ రజిత, స్టాఫ్ నర్స్ దివ్య , మౌనిక పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో తండ్రి, కూతురు మృతి

**-మృతులు వ్యాయామ ఉపాధ్యాయుడు రమేష్, కూతురు సాయి భవిత**

**ధర్మవరం మేజర్ న్యూస్:** పెనుగొండ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ధర్మారం పట్టణానికి చెందిన తండ్రి కూతురు మృతి చెందారు. ధర్మవరంపట్టణానికి చెందిన పీఈటీ రమేశ్ అతని కుమార్తె సాయిభవిత బుధవారం పెనుకొండ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందడం బాదాకరమని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మృదేహాలను సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఒకే ఇంటిలో తండ్రి కూతురు మరణం దిగ్భ్రాంతిని కలిగించిందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శెట్టి పిజయచంద్రారెడ్డి కూడా మృతులు రమేష్, సాయి భవిత మృతదేహాలకు నివాళులర్పించారు. యూటీఎఫ్ శాఖ పక్షాన తమ సానుభూతిని కుటుంబసభ్యులకు తెలియజేశారు. యూటీఎఫ్ రమేశ్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటుందని ఆయన తెలిపారు. నివాళు లర్పించిన వారిలో యూటిఎఫ్ నాయకులు రామకృష్ణ నాయక్, ఆంజనేయలు, హరికృష్ణ, సాయిగణేశ్, రామాంజి నేయు లు పాల్గొన్నారు.





# టిడిపి సభ్యత్వంతో కుటుంబానికి శ్రీరామరక్ష



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సోమందేపల్లి, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో టిడిపి సభ్యత్వం పొందిన ప్రతి ఒక్క వ్యక్తికి కుటుంబానికి పార్టీ శ్రీరామరక్షగా నిలుస్తుందని పట్టణ టిడిపి కన్వీనర్ శ్రీరామ్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం నియోజకవర్గంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద పట్టణ టిడిపి కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ వార్డు ఇన్చార్జిలతో శాసనసభ్యులు/మంత్రి సవితమ్మ సూచన మేరకు సభ్యత్వ నమోదు పై సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డుల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉదృతం చేయాలని ప్రతి వార్డు ఇన్చార్జి బాధ్యతలు తీసుకొని ప్రతి వార్డులో 500 టిడిపి సభ్యత్వాలు మినిమం చేయాలని పిలుపునిచ్చారు. మన పార్టీ సానుభూతిపరులుగా ఉన్న వారిని కూడా సభ్యత్వం తీసుకొనేలా మన నాయకులు కార్యకర్తలు చొరవ తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో ఏవైనా నామినేటెడ్ పోస్టులు కావాలన్నా, స్థానిక సంస్థల్లో అవకాశం ఇవ్వాలన్నా, పార్టీ పదవుల్లో అవకాశం కావాలన్నా, సభ్యత్వ నమోదు కచ్చితంగా చేసుకోవాలి. ఈ మెంబర్షిప్ లో నూరు రూపాయలు కట్టి సభ్యత్వం తీసుకుంటే ఐదు లక్షలు వరకు ప్రమాద బీమా ఉంటుందని గతంలో రెండు లక్షల రూపాయలు ఉన్నదానిని ఇప్పుడు ఐదు లక్షల వరకు పెంచడం జరిగింది. కుటుంబ పెద్దకు ఏదైనా అనుకోకుండా ప్రమాదం జరిగితే వారి పిల్లలకు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా విద్యాభ్యాసము అందించే బాధ్యత టిడిపి తీసుకోవడం జరుగుతుంది, వార్డుల వారిగా గ్రామాల వారీగా కమిటీలు ఏర్పాటు చేసుకొని సభ్యత్వ నమోదులో ముందుకు వెళ్దామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి వార్డు ఇన్చార్జి లు రమణమ్మ, బాబుల్ రెడ్డి, నంజుండ, నరేంద్ర, రామలింగ, రఘు, రామాంజనేయులు, నారాయణ నాయక్, అస్లాం, దాదు, చెంద్రాయుడు, సుబ్రహ్మణ్యం, బాబు నాయక్, సోము, మల్లి ఖార్జున, ఈశ్వరయ్య, గోపి, అంజేనాయక్, రమేష్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్నేహ పూర్వకమైన పోటీ అలవర్చు కోవాలి




**-టిడిపి నాయకులు జింకా పురుషోత్తం**
**-రెండో రోజు ఐదు జట్ల క్రికెట్ పోటీలు**

**ధర్మవరం మేజర్ న్యూస్:** ఆట పోటీలు స్నేహపూర్వకమైన వాతావరణంలో జరిగితే క్రీడల పట్ల ప్రతి ఒక్కరికి ఉత్సాహం నెలకొంటుందని టిడిపి నాయకులు జింకా పురుషోత్తం పేర్కొన్నారు. సంధ్యా రాఘవ, సోదరుడు సంద రవి సహకారంతో నిర్వహిస్తున్న ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ గురువారం రెండో రోజుకు చేరుకుంది. క్రికెట్ టోర్నీలో ఐదు జట్లు పాల్గొన్నాయి. మొదటగా ఎంజీ వారియర్స్ వర్సెస్ బిగ్ డాడీస్ జట్ల మధ్య పోటీ నిర్వహించగా ఎంజి వారియర్స్ మొదట బ్యాటింగ్ చేసి 87 పరుగులు సాధించగా తర్వాత దిగిన బిగ్ డాడి జట్టు 88 పరుగులు సాధించింది. బిగ్ డాడీ జట్టు విజయాన్ని అందుకుంది. అనంతరం సంజయ్ నగర్ వర్సెస్ ఎర్రగుంట్ల జట్ల మధ్య పోటీ నిర్వహించగా సంజయ్ నగర్ జట్టు మొదటి బ్యాటింగ్ చేసి 70 పరుగులు సాధించగా ఎర్రగుంట జట్టు 71 పరుగులు సాధించింది. ఎర్రగుంట జట్టు విజయకేతనం ఎగరవేసింది. తర్వాత మారుతి నగర్ వర్సెస్ కత్తెకొట్టాల జట్ల మధ్య పోటీ నిర్వహించగా మారుతి నగర్ జట్టు 95 పరుగులు సాధించగా కట్టే కట్టాల జట్టు 77 పరుగులు సాధించింది . మారుతి నగర్ జట్టును విజేతగా ప్రకటించారు. ఈ టోర్నీ తర్వాత గరుడంపల్లి వర్సెస్ సీనియర్స్ జట్ల మధ్య పోటీ నెలకొనగా గరుడంపల్లి జట్టు 67 పరుగులు సాధించగా సీనియర్స్ జట్టు 68 పరుగులు సాధించి విజేతగా నిలిచింది. అనంతరం డివైన్ వర్సెస్ టి పి ఆర్ జట్ల మధ్య పోటీ నిర్వహించగా మొదట బ్యాటింగ్ దిగిన డివైన్ జట్టు 108 పరుగులు సాధించగా టిపిఆర్ జట్టు కేవలం 76 పరుగులు సాధించింది. ఇందులో డివైన్ జట్టు విజయకేతనం ఎగురవేసింది. ఈ కార్యక్రమంలో విశ్వనాథ్, తిరు ఫిరోజ్, టోర్నీ నిర్వాహకులు భరత్, సాయినాథ్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఆదాయ పెంపునకు

# ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**-మునిసిపల్ కమిషనర్**



**ధర్మవరం మేజర్ న్యూస్:** మున్సిపాలిటీ పరిదిలో పెండింగ్లో ఉన్న పన్నుల బకాయిలను వసూళ్లు చేసి మున్సిపాలిటీ ఆధాయానికి పాటుపడాలని కమిషనర్ ప్రమోద్ కుమార్ సూచించారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో సచివాల య కార్యదర్శులు, అమెనిటీ కార్యద ర్శులతో మున్సిపాలిటీ అబివృద్ధిపై సమావేశం నిర్వహించి చర్చించారు. మున్సిపాలిటీలో ఆస్థిపన్ను రూ.13.77కోట్లు, నీటిపన్ను 8.88కోట్లు, ఖాళీస్థలాల పన్ను రూ.90లక్షలు ఉన్నాయని, వీటిని సకాలంలో వసూళ్లు చేయాలన్నారు. పన్నులను వసూళ్లలో వేగవంతం చేయాలని సూచిం చారు. పట్టణంలోని అన్నివార్డుల కార్యదర్శులు పన్నులపై ప్రత్యేక దృష్టిసారిం చాలన్నారు.

## రోడ్డు ప్రమాదం జరగడం బాధాకరం - సిసి హరి



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని గ్రామానికి చెందిన పలువురు మంగళవారం కర్నాటకలో రోడ్డు ప్రమాదానికి గురిఅయిన విషయం తెలిసినదే. అయితే ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, చికిత్స నిమిత్తం ఇంటికి వచ్చిన మల్లికార్జునను మండల తొగటవీర క్షత్రీయ సంఘం అద్యక్షులు సిసి హరి, గురువారం గీతానగర్ లో అతని స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. అతనితో కలిసి రోడ్డు ప్రమాదం జరిగిన తీరు అడిగి తెలుసుకున్నారు. దేవుడి దయవల్ల పెద్ద ప్రమాదం నుండి బయటపడ్డారని, ప్రతి వాహనదారూడు తమ వాహనాలను జాగ్రత్తగ నడపాలని, వేగం వల్ల ఎన్నో అనర్థాలకు గురి కావాల్సి వస్తుందని, త్వరగ కోలుకుని పూర్తి ఆరోగ్యవంతుడిగా ఉండాలన్నారు. సిసి హరితో పాటు చింతా రామంజీ, గంగాధర్, బండారు శ్రీనివాసులు, పల్లా నరసింహ, ఈశ్వర్ బాబు, పామిశెట్టి గోపి పాల్గొన్నారు.

## ఎంపీ పార్థసారథికి తేనీటి విందు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి ఇంట్లో తేనీటి విందు కార్యక్రమానికి హిందూ పురం పార్ల మెంటు సభ్యులు పార్థ సారథి హాజరయ్యారు. మండ ల పరిధిలోని జి గొల్లపల్లి వద్ద నిర్మించిన విద్యుత్ ఉపకేంద్రం ప్రారంభోత్సవానికి హాజరవ డానికి ఆయన రాగా అశ్వర్థరెడ్డి ఆహ్వానం మేరకు ఆయన ఇంటికి తేనీరు స్వీకరించారు. అనంతరం ఆయన కార్యకర్తలతో ముచ్చటించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కార్యదర్శి దేవా నరసింహప్ప, ఉమర్ ఖాన్, శ్రీనివాసులు, లక్ష్మిపతి, వెంకటరెడ్డి, రామాంజినేయరెడ్డి, గంగిరెడ్డి, రాయల్ నరేంద్ర, చిన్న రాయల్, నీల కంఠారెడ్డి, బాలాజీ, శ్రీనివాసరెడ్డి, తిప్పారెడ్డితో పాటు తదితరులు హజరయ్యారు.

## ప్రమాదంలో తండ్రి, కూతురు మృతి

**-నివాళులులర్పించిన మంత్రి ఎన్డీఏ కార్యాలయ ఇంచార్జ్ హరీష్ బాబు**



**ధర్మవరం మేజర్ న్యూస్ :** పెనుకొండ మండలం రోద్దం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న వ్యాయామ ఉపాధ్యా యుడు రమేష్ బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రమేష్ తో పాటు కూతు రు భవిత కూడా మృతి చెందడం జరిగింది. ఈ సంఘటన జిల్లాలో తీవ్ర విషాదాన్ని కలిగించింది. సమాచారం అందుకున్న మంత్రి తన ఎన్డీఏ కార్యాలయ ఇంచార్జ్ హరీష్ బాబుకు సమాచారాన్ని అందించారు. తదుపరి హరీష్ బాబు పట్టణంలోని పోతుకుంట రోడ్డు లో గల వారి ఇంటికి స్వయంగా వెళ్లి, మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇటువంటి ఘటన జరగడం దురదృష్టకరమని, మీ కుటుంబానికి ఎల్లప్పుడూ అండదండలుగా ఉంటామని హరీష్ బాబు తెలిపారు. అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ ఫోన్ ద్వారా రమేష్ భార్యను ఓదార్చారు. ప్రభుత్వం అన్ని రకాలుగా మీకు సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు డోల రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవ ర్యాలీ

## – ముందస్తు పరీక్షలతో క్యాన్సర్‌ను జయిద్దాం – వైద్యాధికారిణి మోనా పిలుపు




అమడగూరు, మేజర్ న్యూస్ : జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యాధికారిణి మోనా, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైద్యాధికారిణి మోనా మాట్లాడుతూ క్యాన్సర్ పై విజయం.. స్క్రీనింగ్ తోనే సాధ్యమన్నారు. అలాగే ముందస్తు పరీక్షలు చేయించుకుంటే క్యాన్సర్ నుండి రక్షణ పొందవచ్చు అన్నారు. క్యాన్సర్ ను ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకుండా, సందేహించకుండా,ఆలస్యం చేయకుండా 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ ఉచితం గా క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలని ఆమె సూచిం చారు. అనంతరం కొంతమంది వ్యక్తులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు. అనంతరం క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించి క్యాన్సర్ ను ఏ విధంగా చేయించుకోవాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ ఓ ఫక్రుద్దీన్, పీహెచ్ ఎన్ సూర్య కుమారి, సూపర్వైజర్లు ఇర్ఫాన్ భాష, నాగమ్మ, స్టాఫ్ నర్స్ మల్లికా, ఆరోగ్య సిబ్బంది కార్తీక్, రాము నాయక్, గాయత్రి, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

# నాగులగుడ్డం తాండాలో సికిల్ సిల్ అనీమియా రక్త పరీక్షలు



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలంలోని గిరిజన గ్రామీణ ప్రాంతమైన నాగలగుడ్డం తాండా గ్రామంలో తరిమెల పీహెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ శంకర్ నాయక్ సికిల్ సెల్ అనీమియా జన్యుపరమైన రక్తహీనత కు సఃబంధించి 50 మందికి రక్త పరీక్షలు నిర్వహించినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని గిరిజన గ్రామీణ ప్రాంతాలలో సికిల్ సెల్ అనిమియా రక్త పరిక్షలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. తాండా గ్రామంలోని 0–40 సంవత్సరాల వయసు గల వారందరికీ రక్త పరీక్షలు నిర్వహించినట్లు తెలియజేశారు. వ్యాధి గల వారికి చికిత్సలు అందించినట్లు ఆయన తెలియజేశారు. ఈకార్యక్రమంలో సచివాలయ ఆరోగ్య కార్యకర్తలు రమణ, గీత, రామాంజనమ్మ, హెల్త్ ప్రొవైడర్ వరలక్ష్మి,పలువురు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు ఫొటోలు మార్ఫింగ్ చేసే వారిపై కఠిన చర్యలు

## – ఎస్సై మల్లికార్జున రెడ్డి



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :మండలంలోని వ్యక్తులు సోషల్ మీడియాలో (ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, వాట్సాప్, యూట్యూబ్, టెలిగ్రామ్) తదితర వాటిలో ఎవరైనా ప్రభుత్వంపై, ప్రభుత్వంలోని వ్యక్తులపై, మహిళలపై అసభ్యకరంగా పోస్టులు పెట్టినా, మార్ఫింగ్ చేసిన, ఫార్వర్డ్ చేసిన ఆ వ్యక్తితో పాటు గ్రూప్ అడ్మిన్ పై సైతం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై మల్లికార్జున్ రెడ్డి హెచ్చరించారు. ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా ఏదైనా పోస్ట్ ను ఫార్వర్డ్ లేదా షేర్ చేసే ముందు ఆలోచించాలని సూచించారు. ఎవరిపై నైనా కేసు నమోదు అయిన వెంటనే వారి ఫోన్ కూడా సీజ్ చేస్తామన్నారు. అలాంటి వ్యక్తులపై సైబర్ క్రైమ్ షీట్ కూడా ఓపెన్ చేయబడుతుందని హెచ్చరించారు. పోస్టల్ పెట్టే వారిపై ఇప్పటికే నిగా ఉంచామని.. మళ్లీ హెచ్చరి స్తున్నామని ఎస్సై తెలిపారు. పోస్టల్ పట్టిన వారిపై కేసులు కూడా నమోదు చేస్తామన్నారు.

# గోకులం షెడ్ పనులు పరిశీలన



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని జోగన్నపేటలో గురువారం గోకులం షెడ్ నిర్మాణ పనుల ను ఎంపీడీఓ రఘునాథ్ గుప్తా పరిశీలించారు. ఎంపీడీఓ గుప్తా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతన్నలకు అండగా పాడి పశువులు స%శీ% వృద్ధికి తోడ్పాటుగా 10శాతం లబ్ధిదారుని వాటా, ఉపాధి హామీ పథకం ద్వారా 90 శాతం సాయం అందిస్తూ 9 మీటర్లు పొడవు 3 వెడల్పు తో మూడు దశల ద్వారా బేస్ మెంట్, రూఫ్ లెవెల్, ఫిజికల్ కంప్లీట్ లతో పూర్తి అవుతుందని, రెండు లక్షల ముప్పై వేలు రూపాయలు పూర్తిగా అందించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశం ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఈవో రామకృష్ణ ,టి.ఏ గంగాధర్ పాల్గొన్నారు.

# టిడిపి కార్యకర్త ఆత్మహత్యకు కారణమైన నిందితుల అరెస్టు..



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** బుక్కపట్నం మండలంలోని మారాల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త మేకల గౌతం ఆత్మహత్యకు కారణమైన వారిలో ముగ్గురిని అరెస్టు చేసినట్టు పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం పుట్టపర్తిలోని డిఎస్పి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ మారాల గ్రామానికి చెందిన మేకల నారాయణ స్వామి ఎనిమిది సంవత్సరాల క్రితం పుట్టపర్తికి వచ్చి టెంకాయల వ్యాపారం చేసుకుని జీవిస్తున్నాడని, నారాయణస్వామి కుమారుడైన గౌతం బెంగళూరులో డెలివరీ బాయ్‌గా పని చేస్తున్నాడన్నారు. మొహరం పండుగ సందర్భంగా జూలై 27వ తేదీ నారాయణస్వామి కుటుంబంతో మారాలకు వచ్చాడని, ఆ సందర్భంలో నారాయణ స్వామి తన ట్రాక్టర్ ను గ్రామానికి చెందిన ఏదులపల్లి రామ్మోహన్ ఇంటిముందు వేగంగా తోలినాడు అని రామ్మోహన్ తో పాటు కుటుంబ సభ్యులు నారాయణస్వామిపై దాడి చేశారన్నారు. ఈ ఘటనపై ఈనెల రెండవ తేదీ నారాయణస్వామి బుక్కపట్నం పోలీస్ స్టేషన్ లో స్థానిక టిడిపి నాయకులతో కలిసి ఎస్సై కృష్ణమూర్తికి తెలియజేశారున్నారు. రాతపూర్వకంగా ఫిర్యాదు ఇవ్వాలని ఎస్సై తెలపగా అదే రోజు సాయంత్రం నారాయణస్వామి తన కుమారుడు గౌతమ్ తో కలిసి ద్విచక్ర వాహనంపై బుక్కపట్నం కు వస్తుండగా దారి మధ్యన గ్రామానికి చెందిన రామ్మోహన్, సన్న రాములు, గోపి, ప్రసాద్ లు కలసి గౌతమ్ ను భయపెట్టి మా పైనే ఫిర్యాదు చేస్తారా.. చంపితే మీకు దిక్కు ఎవరు అంటూ దాడికి ప్రయత్నించారన్నారు. ఈ ఘటనలో కలత చెందిన గౌతం పుట్టపర్తికి వస్తు దారి మధ్యలో పెట్రోల్ తీసుకొని రాత్రి 8:30 గంటల సమయంలో పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేశాడన్నారు. కుటుంబ సభ్యులు బాధితుడిని సత్యసాయి జనరల్ ఆసుపత్రికి తరలించి అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి అక్కడి నుంచి బెంగళూరులోని విక్టోరియా ఆసుపత్రికి తరలించగా బుధవారం రాత్రి గౌతమ్ మృతి చెందాడున్నారు. ఈ ఘటనలో ఏదులపల్లి సన్న రాములు, ప్రసాద్, గోపాల్ లను అరెస్టు చేయడం జరిగిందని, రామ్మోహన్ అనే వ్యక్తి పరారీలో ఉన్నాడన్నారు. పరారీలో ఉన్న రామ్మోహన్ ను పట్టుకోవడానికి ఇద్దరూ ఎస్ఐలను నియమించడం జరిగిందని డిఎస్పి విజయ్ కుమార్ పేర్కొన్నారు. సమావేశంలో పుట్టపర్తి సీఐ సునీత , బుక్కపట్నం ఎస్ఐ కృష్ణమూర్తి ఉన్నారు.

# ఘనంగా ఆచార్య ఎన్‌జి రంగా 124వ జయంతి వేడుకలు..



మడకశిర, మేజర్ న్యూస్: వ్యవసాయ రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఆచార్య రంగా 124 జయంతి వేడుకలు స్థానిక పట్టణ పరిధిలోని ఆచార్య రంగా వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగం గా తొలతగా ఎన్‌జి రంగా చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం కళాశాల అసోసి యేషన్ డీన్ సరోజినీ దేవి మాట్లాడుతూ, ఎన్‌జి రంగా గొప్పతనాన్ని విద్యార్థులకు ఆమె వివరించి, వ్యవసాయ రంగానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఎన్ జి రంగా వ్యవసాయ రంగానికి చేసిన విశేష కృషిని ప్రభుత్వం గుర్తించి కళాశాలకు ఆయన పేరు పెట్టారని ఆమె తెలిపారు. ఆయన చేసిన సేవా,కృషిని ప్రతి విద్యార్థి గుర్తించుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని విద్యార్థులకు ఆమె సూచించారు. ఆయన కృషి ఎందరికో స్ఫూర్తిదాయమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేషన్ డీన్ సరోజినీ దేవి, ఆఫీసర్ ఇంచార్జ్ సుమతి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# విధుల్లోకి తీసుకోవాలని ఎపియంకు వినతి

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో ని వెలుగు కార్యాలయంలో గురువారం ఏపియం రమణప్పకు మండల వ్యాప్తంగా యానిమేటర్లు తమను తిరిగి వీధిలోకి తీసుకోవాలని కోర్టు ఇచ్చిన ఉత్తర్వుల కాపీని అందజేశారు. యానిమేటర్లు మాట్లాడుతూ తాము పని చేస్తూ జీవనం సాగించేవారమని, తమను అన్యాయంగా తొలగించారని, విషయమే కోర్టుకు వెళ్లగా కోర్టు తమను విధులకు తీసుకోవాలని ఆర్డర్ ఇవ్వడం జరిగిందన్నారు. కోర్టు ఇచ్చిన కాపీని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చాముండి, ఉమాదేవి, భాగ్యమ్మ, శిరీష, కరిష్మా, తాజూన్ లున్నారు.



# చట్ట వ్యతిరేకంగా పోస్టులు పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం

## – జిల్లా ఎస్పీ




**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** సోషల్ మీడియాలో అవాస్తవాలు ప్రచారం చేసిన, అసభ్యకరమైన పోస్టులు పెట్టిన, అటువంటి వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వి రత్న హెచ్చరించారు. ఈ మేరకు గురువారం జిల్లా ఎస్పీ పత్రికా ప్రకటన విడుదల చేశారు. వర్గాల మధ్య విద్వేషాలు రగిల్చే విధంగా, వ్యక్తిగత పేరుపైన ఫోటోలు మార్ఫింగ్ చేసిన, మాన అభిమానాలు దెబ్బ తినే విధంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన, అదేవిధంగా సోషల్ మీడియా వేదికగా మతపరమైన, సున్నిత అంశాల్లో అవాస్తవాలు ప్రచారం చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించేలా వ్యవహరిస్తే అటువంటి వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అసభ్యకరమైన పోస్టులు పెట్టే వారిపై సైబర్ సెల్ సోషల్ మీడియా విభాగం నందు ప్రత్యేక నిఘా ఉంచామని, సదరు చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడే వారిపై చర్యలు తప్పవన్నారు. అవాస్తవ ప్రచారాలను ప్రజలు ఎవ్వరూ నమ్మవద్దని ఎస్.పి సూచించారు. ఫేక్ న్యూస్ వ్యాప్తి లేదా ఫార్వర్డ్ చేసే వారిపై నిఘా ఉంచామని, నిజానిజాలు తెలుసుకోకుండా సోషల్ మీడియా లో పోస్ట్ చేసే వారిపై, షేర్ చేసే వారిపై, సంబంధిత గ్రూప్ అడ్మిన్ల పై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్.పి హెచ్చరించారు.

# కిడ్నీవ్యాధిగ్రస్తుడికి ఆర్థిక సహాయం

లేపాక్షి, మేజర్ న్యూస్ : లేపాక్షి పంచాయతీ పరిధిలోని గలిబిపల్లి గ్రామానికి చెందిన చౌడప్ప అనే వ్యక్తి గత కొన్ని రోజుల నుండి కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ విషయాన్ని స్థానికంగా ఉన్న ప్రజలు లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానంద స్వామి దృష్టికి తీసుకొని రాగా వెంటనే స్పందించి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశాడు. ఆర్థిక సహాయం అందజేసినందుకు చౌడప్ప కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ కుమారుడు బోర్ల అంజన్ రెడ్డి పాల్గొన్నారు.



# జిల్లాలో 5.06 లక్షల మందికి దీపం-2 పథకం వర్తింపు

**- సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ - మొదటి ఉచిత సిలిండర్ కు మార్చి 31 వరకు వ్యవధి**

**- ఒకే ఇంట్లో బహుళ గ్యాస్ కనెక్షన్‌లను కలిగి ఉన్నప్పటి ఒక గ్యాస్ కనెక్షన్ కే పథకం వర్తింపు - జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**



**అనంతపురం మేజర్ న్యూస్ :** జిల్లాలో 5,05,831 మందికి దీపం 2 పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ చేస్తున్నామని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ తెలిపారు.గురువారం మధ్యాహ్నం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలో దీపం-2 పథకం అమలుపై తీసుకుంటున్న చర్యలు గురించి పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పాత్రికేయులతో మాట్లాడుతూ, ప్రస్తుతం దీపం -2 పథకం ద్వారా అర్హత ఉన్న ప్రతి ఇంటికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలో 5,05,831 మందికి ఉచిత గ్యాస్ సిలిండర్ లను ప్రతి నాలుగు మాసాలకు ఒకటి చొప్పున సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ -జూలై మధ్యకాలంలో ఒకటి ,ఆగస్టు -నవంబర్ మధ్యకాలంలో ఒకటి ,డిసెంబర్-మార్చ్ మధ్య కాలంలో ఒక గ్యాస్ సిలిండర్ చొప్పున మూడు సీలిండర్లు ఉచితంగా అందజేస్తారన్నారు. మొదటి ఉచిత సిలిండర్ కు 2025, మార్చి 31 వరకు వ్యవధి ఉన్నందున వినియోగదారులు ఎవరు కంగారు పడాల్సిన పనిలేదని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఒకే ఇంట్లో బహుళ గ్యాస్ కనెక్షన్‌లను కలిగి ఉన్నప్పటికీ, ఒక గ్యాస్ కనెక్షన్ కే పథకం వర్తిస్తుందన్న విషయాన్ని ప్రతి వినియోగదారుడు గుర్తుంచుకోవాలన్నారు. ఇందుకోసం ప్రత్యేకించి ఎక్కడ దరఖాస్తు చేయవలసిన పనిలేదని,ఆధార్ కార్డు ఇవ్వాల్సిన అవసరం లేదని,ఇప్పటికే గ్యాస్ కనెక్షన్ కు వినియోగదారుల ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ లింక్ అయి ఉంటుంది కాబట్టి ఆటోమేటిక్ గా ప్రభుత్వం ద్వారా అర్హులైన వారందరికీ వారు ఆధార్ లింక్ చేసిన మొబైల్ నెంబర్ కు గ్యాస్ బుక్అయినట్లు ఎస్ఎంఎస్ లు వస్తాయన్నారు.గ్యాస్ సిలిండర్ వినియోగదారునికి అందించిన 48 గంటలలోపు రాయితీ మొత్తం వారి వారి బ్యాంకు ఖాతాకు జమవుతుందన్నారు. ఈ క్రమంలో ఎవరికైనా ఏదైనా సమస్యలు ఉత్పన్నమైతే వారు టోల్ ఫ్రీ నెంబర్ '1967' కు గాని ,గ్రామ వార్డు సచివాలయాల్లో గాని లేదా పిజిఆర్ఎస్ పరిష్కార వేదికలో లికానీ ఫిర్యాదు చేయవచ్చున్నారు. ప్రతి ఒక్కరూ ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించాలని, వారి ఇంటి వద్దకు గ్యాస్ సిలిండర్ పంపిణీకి డెలివరీ బాయ్స్ వచ్చినప్పుడు ఈ కేవైసీ చేయించాలన్నారు.కొత్త కార్డులు ఉన్నవారికి ఈకేవైసీ చేయించిన తర్వాత మాత్రమేవారికి ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తారన్నారు. డిఎస్ఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నిన్నటి సాయంత్రం వరకు 93,128 గ్యాస్ సిలిండర్ కోసం బుకింగ్ చేయగా, 55,925 మందికి గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. మిగిలిన వారికి త్వరలోనే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో అర్హత కలిగిన వారికి శాఖా పరంగా ఉన్న రేషన్ కార్డుల డాటాలతో సరి పోల్చి జిల్లాలోని వివిధ ఆయిల్ కంపెనీలకు జాబితాలను పంపడం జరిగిందన్నారు. అంతేకాకుండా నియోజకవర్గాల వారిగా అర్హత ఉన్న వారి జాబితాలను ఆర్డీవోలకు, తహసిల్దార్లకు, గ్యాస్ ఏజెన్సీలకు కూడా పంపడం జరిగిందన్నారు. దీపం-2 పథకం కింద ఇంకా అర్హత ఉన్న వారిసంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందన్నారు.అలాగే వివిధ స్కీముల కింద గ్యాస్ కనెక్షన్లు మంజూరు అయిన వారు వారి యొక్క కనెక్షన్లను దీపం-2 పథకం కింద లింక్ అయి ఉండాలని తెలిపారు.

# విద్యార్థుల అపార్ అప్డేషన్ త్వరితగతిన పూర్తి చేయాలి

**- ప్రతిరోజు 15 వేల అపార్ అప్డేషన్ చేపట్టాలి - వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.వి**



**అనంతపురం మేజర్ న్యూస్ :** జిల్లాలో విద్యార్థుల అపార్ అప్డేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆదేశించారు. అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి గురువారం సాయంత్రం విద్యార్థుల అపార్ అప్డేషన్, తదితర అంశాలపై జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష అధికారులు, అన్ని మండలాల విద్యాశాఖ అధికారులతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల అపార్ అప్డేషన్ ప్రక్రియలోని ఆటంకాలను అధిగమించేందుకు విద్యాశాఖ అధికారులు, ఆధార్ నోడల్ ఆఫీసర్ సమన్వయంతో పని చేయాలని ఆదేశిం చారు. విద్యార్థుల జనన ధ్రువీకరణ పత్రాలు విషయంలో నకిలీ పత్రాలు జారీ చేసేవారు, వాటిని తెచ్చి అవకతలకు పాల్పడే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. జిల్లాలో మొత్తం 3,71,001 మంది విద్యార్థుల అపార్ అప్డేషన్ చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు 1.90 లక్షల మంది విద్యార్థులకు జనరేట్ చేయగా, ఇంకా 1.80 లక్షల మంది విద్యార్థులకు అపార్ అప్డేషన్ చేయాల్సి ఉందన్నారు. ప్రతి రోజు 15 వేల మంది విద్యార్థుల అపార్ అప్డేషన్ చేపట్టాల న్నారు. మండలాల వారిగా చూసుకుంటే అనంతపురంలో 78,960 పంది విద్యార్థులు ఉండగా, ఇప్పటికి 30,370 మందికి అపార్ జనరేషన్ పూర్తి అయిందని, ఇంకా 48,500 మందికి పెండింగ్ ఉందన్నారు. రోజుకు 1,770 విద్యార్థుల అప్డేషన్ చేస్తున్నారని, అలా కాకుండా ఖచ్చితంగా 2,500కి పెంచుకోవాలన్నారు. రెండు పాఠశాలల్లో ఇంకా ఈ ప్రక్రియ మొదలు కాలేదని, 24 గంటల్లోనే అక్కడ వెంటనే మొదలు పెట్టాలన్నారు. ఇందులో ఎలాంటి అవకతవకలు చేయడానికి వీలు లేదన్నారు. ప్రైవేట్ స్కూల్స్ లతో వాట్సాప్ గ్రూప్ తయారు చేయాలన్నారు. అపార్ అప్డేషన్ లో క్షేత్రస్థాయి నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని, ప్రతిరోజు ఆధార్ నోడల్ అధికారి ఆధార్ కేంద్రాలను తనిఖీ చేయాలని, జిల్లా విద్యాశా ఖ అధికారి కూడా ఆధార్, మీసేవ కేంద్రాలను తనిఖీ చేయాలని, విద్యార్థుల తల్లిదండ్రు లు ఎలాంటి ఇబ్బందులు పడుతున్నారు అనేది తనిఖీ చేయాలని ఆదేశించారు. అపార్ ఐడి క్రియేషన్ పై ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని, జిల్లాలో సజావుగా ఈ ప్రక్రియ చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. . యుడైస్ ప్రొఫైల్ పురోగతిలో ప్రతిరోజు 15 వేలు చేయాలని, జిల్లాలోని యల్లనూరు మండలం రాష్ట్రంలోనే టాప్ 10వ స్థానంలో ఉండడంతో ఆ మండల ఎంఈఓని అభినందించారు. పాఠశాల అటెండెన్స్ లో గుంతకల్లు, బ్రహ్మసముద్రం, ఇతర మండలాలలో తక్కువగా ఉందని, వెంటనే పురోగతి చూపించాలన్నారు. ఎడ్యుకేషన్, వెల్ఫేర్ అసిస్టెంట్ల తనిఖీలు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీలు ఎప్పటికప్పుడు చేసేలా చూడాలన్నారు. మధ్యాహ్న భోజనానికి సంబంధించి మెనూ పరిశీలించి రిపోర్ట్ ఇవ్వాలని, ప్రతి రోజు రిపోర్ట్స్ 100 శాతం అందించాలని, ఇందులో నాణ్యత పరిశీలించాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఇఓ ప్రసాద్ బాబు, డివిఈవో వెంకటరమణ నాయక్, విద్యాశాఖ ఏడి నాగరాజు, సీఎంఓ గోపాల్, ఏపిఎం నాగరాజు, పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని ఔట్ సోర్సింగ్ ఉద్యోగి..!

**- ఆలస్యంగా విధులకు హాజరు**



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని ఉమ్మడి అంబేద్కర్ గురుకుల పాఠశాలల జిల్లా కో ఆర్డినేటర్ (డీసీవో) కార్యాలయంలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగి గంగాధర్ విధులకు హాజరవ్వడంలో సమయ పాలన పాటించడం లేదు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పనిచేసే అధికారి, ఉద్యోగి తప్పనిసరి ఉదయం 10:30 నుంచి 11గంటలోపు కార్యాలయ విధులకు హాజరై ఫేసియల్ యాప్‌లో హాజరు వేయాలి. డీసీవో కార్యాలయంలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగి గంగాధర్ గురువారం ఉదయం 11:16 నిముషాలైన విధులకు హాజరు కాలేదు. కార్యాలయంలో సిబ్బందిని అడిగితే వస్తున్నాడని తెలిపారు. అయితే కార్యాలయానికి ఆలస్యంగా రావడానికి ఆ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి అనుమతి తీసుకున్నారా అని డీసీవో ఉదయ శ్రీను ఫోన్లో అడిగితే తనతో అను మతి తీసుకోలేదని ఆమె తెలియ జేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగి గంగాధర్ ఆరేళ్లుగా డీసీవో కార్యాల యంలోనే పనిచేస్తున్నారు. ఈ ఉద్యోగిపై అనేక మార్లు అవినీతి ఆరోపణలు, ఫిర్యాదులు వచ్చినా సంబంధిత అధికారులు బదిలీ చేయకుండా డీసీవో కార్యాలయంలోనే పనిచేయిస్తున్నారు. ప్రస్తుత డీసీవో అయిన ఈ ఔట్ సోర్సింగ్ ఉద్యోగిని బదిలీ చేస్తారా... కొనసాగిస్తారా వేచి చూడాలి.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, గుడిబండ,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల, పెనుకొండ ఇన్ చార్జ్,
పెనుకొండ టౌన్, పెనుకొండ రూరల్,
చెన్నెకొత్తపల్లి,

## మాపటేల సూది మందులు కూడా కరువేనా...?

**- పేరుకు మాత్రమే 24గంటల ఆసుపత్రి... మధ్యాహ్నం దాటితే కనిపించని డాక్టర్లు**




**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో మాపటేశా, సాయం కాలం, రాత్రివేళ ఏదైనా రోగం వచ్చి బాగాలేదని వస్తే ఇక్కడ సూది మందులు కూడా కరువేనని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పేరుకు మాత్రమే 24 గంటల ఆసుపత్రి అని మధ్యాహ్నం దాటితే సూది మందులు కూడా కరువేనని పలువురు పేదలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డాక్టర్ ఉన్నప్పుడే వచ్చి చూపించుకోవాలని వారు చెబితేనే సూదిమందులు వేస్తామని కొంత మంది ఆసుపత్రి సిబ్బంది తెలియజేస్తున్నారని తాము కూలికి పోయి వచ్చి ఏదైనా రోగం వచ్చి ఆసుపత్రి దగ్గరికి వెళితే ఆసుపత్రి సిబ్బంది ఈ విధంగా తెలియజేస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు కానీ లేదా ప్రజాప్రతినిధులు గాని దీనిపై వెంటనే తగు చర్యలు తీసుకొని ఏదో ఒక డాక్టర్ ని తప్పకుండా 24 గంటలు అందుబాటులో ఉంచి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి సూది మందులు అందుబాటు లో ఉంచాలని పలువురు రోగులు డిమాండ్ చేస్తున్నారు.

# వికలాంగుడి ఇల్లు ఇప్పించండి సార్..!!

**-ఆర్డీవోని వేడుకున్న వికలాంగులు**



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** శారీరక వికలాంగుడైన బీదర్‌కొంతం నివాసి విజయ్ కుమార్ కి ఆర్డిటి ఇంటిని గ్రామానికి చెందిన వ్యక్తి ఆక్రమించి వికలాంగుడైన విజయ్ కుమార్ ను గెంటివేశారు. ఆర్డిటి ఇంటిని కబ్జా కోరల నుండి విడిపించి వికలాంగుడు కి అప్పగించాలని కళ్యాణ్ దుర్గం ఆర్డీవోకి వికలాంగుల హక్కుల జాతీయ సంఘం జిల్లా అధ్యక్షులు వసంత కుమార్ తదితరులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు ఒక పత్రిక ప్రకటన ను గురువారం విడుదల చేశారు. వారు మాట్లాడుతూ కనేకల్లు మండలం బిదురుకుంతం గ్రామానికి చెందిన లింగాయతు శివకుమార్ కుమారుడు విజయకుమార్ బుద్ధిమంతుడు వికలాంగుడు శ్రీలక్ష్మి సంఘం సభ్యుడుగా 2019 సంవత్సరంలో ఆర్ డి టి సంస్థ ఇల్లు మంజూరు చేశారు. సర్వే నంబర్ 15 లో ఇంటిని నిర్మించుకున్నాడని తెలిపారు. ఈ ఇంటిని కోటిరెడ్డి అనే వ్యక్తి తన పలుకుబడితో బలహీనుడైన వికలాంగుల ఇంటిని ఆక్రమించి బయటకు నెట్టి వేశారని ఆరోపించారు. వికలాంగుడికి మద్దతుగా వచ్చేవారని రాకుండా అడ్డుకున్నారని తెలిపారు. తన తండ్రి పాత ఇంటిలోనే వికలాంగుడు విజయ్ కుమార్ నివాసం ఉంటున్నారు ఆక్రమించిన ఇంటిని వికలాంగుడైన విజయకుమార్‌కు అప్పగించాలని ఆ గ్రామ పెద్దలు గోపాల్, బసవరాజు, రుద్ర గౌడ, సుమ తదితరులు తీర్మానం చేసి కోరుతున్నారు. ఇదే విషయాన్ని కళ్యాణ్ దుర్గం ఆర్డీవో కి వికలాంగుల సంఘం సభ్యులు వసంత కుమార్ రాజేష్ ధన స్వామి రాజన్న రామాంజనేయులు దివ్యాంగుడు తండ్రి శివ కుమార్ తో కలిసి తమకు న్యాయం చేయాలని విన్నవించారు. దీనికి ఆర్డిఓ స్పందించి త్వరలోనే వికలాంగుడికి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# మండల వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వం జోరు



**కూడేరు, మేజర్ న్యూస్ :** ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండల వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు సభ్యత్వ నమోదు కార్యక్రమాలను వేగవంతం చేపట్టారు. తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండారపు శ్రీధర్ చౌదరి ఆధ్వర్యంలో గురువారం కూడేరు మండలం పి. నాగిరెడ్డిపల్లి అంబేద్కర్ కాలనిలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం 2024సభ్యత్వ రుసుము ఎప్పటిలగా 100 రూపాయలు మాత్రమే పార్టీ సభ్యత్వం రుసుము నాయకులు కార్యకర్తలు స్వయానా వారే చెల్లించి తెలుగుదేశం పార్టీ పార్టీ సభ్యత్వాన్ని గ్రామాలలో వందల సంఖ్యలో నమోదు చేసుకోవడం జరుగుతున్నదని తెదేపా నాయకులు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తీసుకున్న ప్రతి ఒక్కరికి ప్రమాదవశాత్తు చనిపోయిన కార్యకర్తలకు రూ.10వేలు మట్టి ఖర్చులు, సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు ఇన్సూరెన్స్ రూ.2లక్షల నుంచి రూ.5లక్షలకు పెంచబడినది. వారి కుటుంబ సభ్యులకు విద్య, వైద్య ఉపాధి కోసం సాయం, పి.నాగిరెడ్డిపల్లి బీసీ కాలనీ, అంబేద్కర్ కాలనిలో ప్రతి ఇంటింటికి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డు గురించి ప్రతి ఒక్కరికి వివరించి కార్యక్రమం నిర్వహించడం జరిగింది, అలాగే మండలంలోని గోటుకూరు, రామచంద్రపురం, కమ్ముర్మారు, అరవకూరు, కలగళ్ల, మరుట్ల 123 కాలనీలలో, ఉదిరిపికొండ, జల్లిపల్లి, కొర్ర కోడు గ్రామాల యందు తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు జోరు పెంచారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, జిల్లా నాయకులు, ఆయా గ్రామాలలోని తెదేపా కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థులకు అనుకూలంగా

# బస్సులు ఏర్పాటు చేయని డిఎంను సస్పెండ్ చేయాలి

**-విద్యార్థుల పట్ల ఆర్టీసీ నిర్లక్ష్యం వైఖరి నశించాలి**

**-ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో నిరసన తెలిపిన ఏఐఎస్ఎఫ్ నాయకులు**



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ లో విద్యార్థుల పట్ల ఆర్టీసీ నిర్లక్ష్యం వైఖరి నశించాలని ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంను ఉద్దేశించి ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు వి. వినోద్ కుమార్ మాట్లాడుతూ గుంతకల్ పట్టణం నుండి నక్కల దొడ్డి, నరసాపురం, పాత కొత్తచెరువు, వైటి చెరువు, గొల్లల దొడ్డి గ్రామం గుత్తి మండలం వరకు వెళ్లే బస్సు ఉదయం 8 గంటలకు నుండి రావాల్సిన బస్సు 10:30 రావడం అదేవిధంగా సాయంత్రం వేళలో 5:10 కి రావాల్సిన బస్సు 7:10కి రావడంతో విద్యార్థులందరూ చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. కావున గుంతకల్లు ఆర్టీసీ డిఎంను వెంటనే సస్పెండ్ చేయాలని, అదేవిధంగా విద్యార్థులకు సమయానికి అనుకూలంగా బస్సు నిర్వహించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమానికి శ్రీకారం చుడతామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షుడు బి.రోహిత్ కుమార్, ప్రభుత్వ జూనియర్ కళాశాల కార్యదర్శి శేక్షావలి, కళాశాల నాయకులు లక్ష్మణ్ తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

## మట్కా బీటర్లు అరెస్టు

**లేపాక్షి, మేజర్ న్యూస్ :**
మండల కేంద్రమైన లేపాక్షిలో మట్కా నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు ఎస్సై నరేంద్ర తెలిపారు. అందులో భాగంగానే ముగ్గురు పీటర్ ను అరెస్టు చేసి వారి నుంచి రూ.16000లు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ పేర్కొన్నారు. వీరిపై కేసు నమోదు చేసుకొని హాజరుపరచినట్టు తెలిపారు.

## జిల్లా యూటీఎఫ్ స్వర్ణోత్సవ

# మహాసభలను విజయవంతం చేయండి



**ధర్మవరం మేజర్ న్యూస్:** యూటీఎఫ్ ఆవిర్భవించి 50సంవత్సరాలు పూర్తీ చేసుకున్న సందర్భంగా ఈనెల 10న కదిరిలోని జిల్లాపరిషత్ పాఠశాలలో నిర్వహించే స్వర్ణోత్సవ మమహాసభలను విజయవంతం చేయాలని యూటీఎఫ్ జిల్లా ఆడిట్ కన్వీనర్ రామకృష్ణనాయక్ పిలుపు నిచ్చారు. ఈ మేరకు గురువారం బీఎస్ఆర్ మున్సిపల్ బాలికల ఉన్నతపాఠశాలలో యూటీఎఫ్ నాయకులతో కలిసి ఆహ్వానకరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వం వెంటనే పీఆర్సీని అమలుచేయాలని, బకాయి పడ్డ డీఏ, పీఎఫ్, వెంటనే విడుదల చేయాలన్నారు. అప్లై చేసుకున్న ఈఎల్ఎస్ వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అపార్ నంబర్ జెనరేట్లో ఉపాధ్యాయులపై ఒతి డితగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా మున్సిపల్ కన్వీనర్ బిల్లే రామాంజినేయులు, యూటీఎఫ్ నాయకులు రాంప్రసాద్, హరిశంకర, ప్రదీపకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాల నిషేధంపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

**-25 వ వార్డు టిడిపి ఇంచార్జ్ భీమనేని**



**ధర్మవరం మేజర్ న్యూస్:** బాల్యవివాహాల నిషేదం పై ప్రజల్లో అవగాహన కల్పించాలని 25వ వార్డు టీడీపీ ఇన్చార్జ్ భీమనేని ప్రసాదానాయుడు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 25వ వార్డులో బాల్యవివాహాల నిషేదితం గురించి ప్రజల్లో అవగాహన కల్పించడానికి వార్డు కమిటిని ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఈ కమిటిలో చైర్మన్ గా భీమనేని ప్రసాదానాయుడు, సభ్యులుగా సచివాలయ అడ్మిన్ సాయిప్రకాశ్, పాఠశాల హెచ్ఎం నాగప్ప, గ్రామ సమైక్యసభ్యురాలు పుష్పలత, ఏఎన్ఎంకాత్యాయని, అంగన్వాడీ కార్యకర బి తులసమ్మ, రక్షిత, కన్వీనర్గా మహిళాపోలీసు ఉమాదేవిలను ఎంపిక చేశారు. వీరు వార్డుల్లోపర్యటిస్తూ బాల్యవివాహాలను 18ఏళ్లలోపు వారికి చేయరాదని, అలా చేస్తే చట్టపరంగా పడే ఇబ్బందులు తదితర సమస్యలను ప్రజలకు అవగాహన కల్పిం చాల్సి ఉంటుందని చైర్మన్ తెలిపారు.

## పెరిగిన విద్యుత్ చార్జీలు వెంటనే ఉపసంహరించాలి

**- బిల్లే ముత్యాలు**




**రామగిరి మేజర్ న్యూస్:** విద్యుత్ చార్జీలు వెంటనే ఉపసంహరించాలని రాప్తాడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యుడు బిల్లే ముత్యాలు డిమాండ్ చేశారు. గురువారం రామగిరి మండలంలోని పేరూరు విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట ఏపీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఆదేశాల మేరకు పెరిగిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం అక్కడ ఉన్న సిబ్బందికి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామగిరి కాంగ్రెస్ నాయకులు ఆకులేటి నాగేష్, నాగసముద్రం ఆంజనేయులు, గడ్డం మంజు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'అపార్' తో విద్యార్థుల అవస్థలు - ఎస్ఎఫ్ఐ



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** విద్యార్థుల వివరాల నమోదు కొత్త ప్రక్రియ 'అపార్' తో విద్యార్థుల అవస్థలు పడుతున్నారని గురువారం గుంతకల్లు ఆర్డీవోకు ఎస్ఎఫ్ నాయ కులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు సి. రమేష్, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి వెంకీ, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి సురేంద్ర మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూతనంగా విద్యార్థుల వివరాల కోసం ప్రారంభించిన ఆపార్ లో విద్యార్థుల వివరాలను పొందుపరచడానికి బర్త్ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డులో పేర్లు తప్పుగా ఉండడం, బర్త్ సర్టిఫికెట్ లేకపోవడం, తల్లిదండ్రుల ఆధారుల్లో పేర్లు తప్పుగా ఉండడం మొదలైన సమస్యలతో విద్యార్థులను ఆధర్ కేంద్రాల చుట్టూ, మీ సేవల చుట్టూ తిరుగుతూ చాలా ఇబ్బందులు గురవుతున్నారు. గుంతకల్ ఆర్డీవో పరిధిలో ఉన్న మండల విద్యాశాఖ అధికారులు, డివైఈవోలతో చర్చించి విద్యార్థులు ఇబ్బందులు పడకుండా అదనపు ఆధార్ సెంటర్లను ఏర్పాటు చేయాలి, అదేవిధంగా లేట్ బర్త్ సర్టిఫికెట్స్ ఆర్ డి ఓ ఆఫీస్ లో తొందరగా మంజూరు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు చందు, జయరాం, నెట్టి కంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేద్దాం

**– సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ, జడ్పీటీసీలు**




అమడగూరు, మేజర్ న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని ఎంపీపీ గజ్జల ప్రసాద్ రెడ్డి , జడ్పిటిసి కవితా శివశంకర్ రెడ్డి లు పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గజ్జల ప్రసాద్ రెడ్డి అధ్యక్ష తన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గజ్జల ప్రసాద్ రెడ్డి, జడ్పిటిసి కవితా శివశంకర్ రెడ్డి లు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రతినిధులు , మండల స్థాయి అధికారులు గట్టిగా కృషి చేయాలని వారు పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో పని చేస్తే మండలాన్ని అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. మండలంలోని కీలక శాఖ లైన రెవెన్యూ,వ్యవసాయం, ఉపాధి, ఆరోగ్యం తదితర వాటిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని వారు సూచించారు. అనంతరం శాఖల వారీగా అధికారులు అభివృద్ధి పనులు, చేపట్టాల్సిన అభివృద్ధి పనుల పై వివరించారు. తౌలుత ఆర్డబ్ల్యూఎస్ జే ఈ అనిల్ కుమార్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా తాగునీటి పథకం బోర్లు 98 ఉన్నాయని అందులో 90 శాతం పైనే పథకం బోర్లు పని చేస్తున్నాయన్నారు. అలాగే 74 చేతి పంపులు ఉన్నాయని దాదాపు 60 చేతి పంపులు వినియోగంలో ఉన్నాయని, తాగునీటి సమస్య లేదన్నారు. నీటి సమస్య ఉన్న గ్రామాలలో సర్పంచ్ ల సహకారం తో సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. వైద్యాధికారిణి మోనా మాట్లాడుతూ ఈనెల 4వ తేదీ నుంచి అప్పుడే పుట్టిన చిన్నారులు 14 సంవత్సరాల వయసు గల చిన్నారులను గుర్తిం చి వయసుకు తగ్గ ఎదుగుదల, బలహీనత, వినికిడి లోపం, మూగ తదితర దీర్ఘకాలిక వ్యాధులను గుర్తించి వారికి వైద్య పరీక్షలు నిర్వ హించి మెరుగైన వైద్యం కోసం హిందూపూర్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేయనున్నట్లు ఆమె తెలిపారు. ట్రాన్స్కో ఏ ఈ చంద్ర నాయక్ మాట్లాడుతూ మండలంలో రైతు లకు, ఇళ్లకు నాణ్యమైన విద్యుత్ ను అందించేందుకు సిబ్బంది గట్టిగా పని చేస్తున్నారని. అలాగే కేంద్ర ప్రభుత్వం సోలార్ విద్యుత్ ను సబ్సిడీతో అందిస్తుందని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.మండల వ్యవసాయ అధికారి వెంకటరమణాచారి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఖరీఫ్ సీజన్లో వివిధ పంటలు వేరుశనగ, కంది, మొక్కజొన్న తదితర పంటలు దాదాపు 3450 మందు రైతులు 8198 ఎకరాల్లో పంట సాగు చేశార న్నారు. వీటికి వ్యవసాయ శాఖ సిబ్బంది ఎప్పటికప్పుడు ఈ క్రాప్ నమోదు చేశారన్నారు. అలాగే రబీ సీజన్లో సాగు చేసే ప్రతి రైతు బీమా ప్రీమియం చెల్లిస్తే ఇన్సూరెన్స్ కు అర్హులవుతారు అన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగాదేవి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 59 అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయన్నారు. అంగన్వాడి సిబ్బంది ప్రభుత్వం అందించే పౌష్టికాహార పదార్థాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయడం జరుగుతుందన్నారు. ఏ పి ఎం భారతి మాట్లాడుతూ మండలంలో 29 గ్రామైక్య సంఘాలు గాను 670 పొదుపు సంఘాలకు 7000 మంది మహిళలకు ప్రభుత్వం బ్యాంకుల ద్వారా రుణాలు అందించడం జరిగిందన్నారు. పశు వైద్యాధికారి ధనుంజయ మాట్లాడుతూ మండలంలో ఆమడ గూరు, మహమ్మదాబాద్ గ్రామాల్లో పశు వైద్యశాలలు ఉన్నాయన్నారు. పాడి రైతులకు ఎప్పటికప్పుడు మందులు, తదితర వాటిని అందజేయడం జరుగుతుందన్నారు. పాడి రైతు లకు, గొర్రెలు అనారోగ్యం పాబారిన పడితే స్థానిక ఆరోగ్య కేంద్రానికి సంప్రదిస్తే సత్వరమే వైద్య చికిత్సలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. హౌసింగ్ ఏఈ రమేష్ బాబు మాట్లాడుతూ మండలంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు నిర్మించేందుకు ఇంతకుముందు ఇల్లు నిర్మించి బిల్లులు రాని వారికి పరిశీలించి ఇళ్ల బిల్లులు మంజూరు చేస్తామన్నారు. ఏపీ ఓ అమరావతి మాట్లాడుతూ మండలంలోని ఉపాధి హామీ పనులు మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో జరుగుతున్నాయన్నారు. ఉపాధి కూలీలకు సకాలంలో బిల్లులు మంజూరు చేస్తున్నామన్నారు. ఎంఈఓ జిలాన్ భాష మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 37 ప్రాథమిక పాఠశాలలు, రెండు ప్రాథమికోన్నత పాఠశాలలు, ఎనిమిది ఉన్నత పాఠశాలల, ఆదర్శ పాఠశాల, కస్తూర్బా పాఠశాల లో దాదాపు 3,000 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు అన్నారు. వీరికి విద్యతో పాటు, క్రీడలు, ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మునెప్ప, డిప్యూటీ తహసీల్దార్ మహేశ్వర్ రెడ్డి, సర్పంచులు సురేందర్ రెడ్డి, ఆదినారాయణ, శంకర, షబ్బీర్, ఎంపీటీసీలు నాగరాజు, సురేందర్ రెడ్డి, లక్ష్మీపతి, పెద్దపయ్య, కో ఆప్షన్ నెంబర్ ఖాజా పీరా, జెసి వెంకటేష్, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, వివిధ మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించండి

**– ఎమ్మెల్యేను కోరిన మున్సిపల్ యూనియన్ నాయకులు**




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** మున్సిపల్ కార్మికుల సమస్యల పై అనంతపురం శాసనసభ్యులు ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ గారికి వినతిపత్రం సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాంగోపాల్ వినతిపత్రం అందజేయడం జరిగింది. సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రాంభూపాల్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం చేయాలని కూటమి ప్రభుత్వం లో అనంతపురం శాసనసభ్యులుగా మీ ఆధ్వర్యంలో అయినా మున్సిపల్ కార్మికులకు ఇల్లు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఇప్పటికే మున్సిపల్ కార్మికులు బుక్కరాయసముద్రం దేవరకొండ పక్కన కొండగుట్టలను శుభ్రం చేసుకుని అక్కడ గుడిసెలు వెయ్యడం జరిగినది ఆ స్థలాన్ని మున్సిపల్ కార్మికులకు కేటాయించి ఇల్లు ఇళ్ల స్థలాలుగా మంజూరు చేయాలని తెలియజేస్తూ అలాగే అనంతపురం పట్టణ ప్రజలకు అనుగుణంగా నగరపాలక సంస్థలొ కార్మికుల సంఖ్య పెంచి 1500 మంది కార్మికులు పనిచేసే చోట కేవలం 600 పై చినుకుగా విధులు నిర్వహిస్తున్నారని ఇప్పటికైనా ఉన్న కార్మికులకు పనిభారం తగ్గించి వారి ఆరోగ్యం పట్ల మెరుగైన వైద్యం అందించాలని ఇప్పటికే అనంతపురం నగరపాలక సంస్థ అవినీతితో అక్రమాలతో నిండిపోయిందని నగరపాలక సంస్థలో కూడా తమరు జోక్యం చేసుకొని అవినీతికి అక్రమాలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని అవినీతి అక్రమాలు చేసే వారిపైన ఎంతటి వారికైనా కఠినమైన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే నగరపాలక సంస్థలు విధులు నిర్వహిస్తున్న రెగ్యులర్ కార్మికులకు ఔట్సోర్సింగ్ పారిశుధ్యం మరియు ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికుల పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కారం చేయాలని అదనపు కార్మికులు కోవిడ్ మలేరియా గార్బేజ్ క్లాప్ ఆటో డ్రైవర్లకు 15వేల రూపాయలు వేతనంతో పాటు ఈపీఎఫ్ ఈఎస్ఐ కట్టే విధంగా ఏర్పాటు చేయాలని ఇతర అనేక సమస్యల పైన తెలియజేయడం జరిగినది .అనంతపురం శాసనసభ్యులు ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ఇల్లు ఇళ్ల స్థలాల పైన ఇప్పటికే కూటమి ప్రభుత్వం ఆలోచన చేస్తుందని వీలైనంత త్వరగా కార్మికులు గుడిసెలు వేసుకున్న స్థలాలనే వారికే కేటాయిస్తామని అనంతపురం ప్రజలకి కార్మికుల సంఖ్య లోటుగా ఉన్నందున కార్మికుల సంఖ్య పెంచే విధంగా అధికారులతో చర్చిస్తామని నగరపాలక సంస్థలో విధులు నిర్వహిస్తున్న రెగ్యులరు ఔట్సోర్సింగ్ పారిశుధ్యం మరియు ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికుల పెండింగ్ సమస్యల పైన కూడా త్వరలోనే పరిష్కారం చేస్తామని కలిసికట్టుగా అనంత అభివృద్ధి కోసం కృషి చేద్దామని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర కుమార్, సిపిఎంపట్టణ కార్యదర్శి రామిరెడ్డి, సిఐటియు ప్రధాన కార్యదర్శి లు వెంకటనారాయణ, ముత్తుజ , మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే నాగభూషణ, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏటీఎం నాగరాజు, సిఐటియు నగర నాయకులు ఇర్ఫాన్, మున్సిపల్ జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, నగర అధ్యక్ష కార్యదర్శులు బండారి స్వామి, సాకే తిరుమలేష్, ఉపాధ్యక్షులు శేషేంద్ర కుమార్, ఆదినారాయణ, తదితరులు పాల్గొనడం జరిగినది.

## ఆటో డ్రైవర్ ఆత్మహత్య



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని వేణుగోపాల్ నగర్ టు చెందిన ఆటో డ్రైవర్ నరసింహారాజు (30) అనే వ్యక్తి గురువారం మధ్యాహ్నం తన ఇంట్లో ఫ్యాన్కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. దీంతో గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా మృతి చెందినట్లు వైద్యలో నిర్ధారించారు. ఆత్మహత్యకు గల కారణాలు పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అప్పులు బాధతో ఆత్మహత్యాయత్నం



పామిడి. మేజర్ న్యూస్ : మండలంలోని కాలాపురం గ్రామానికి చెందిన బోయ జింకల మదు. అప్పుల బాధలు తాలలేక గురువారం ఉదయం గడ్డి మందు త్రాగి ఆత్మహత్యాయత్నం చేసాడు.హుటాహుటిన పామిడి ఆసుపత్రికి తీసుకునిరాగా అక్కడి వైద్యులు పరీక్షించి పరిస్థితి విషమంగా ఉందని జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి రెఫర్ చేసి 108వాహనం లో తరలించారు. అతడికి భార్య రాజేశ్వరి, ఇద్దరు కుమారులు అఖిల్, మనోహర్ కలరని కుటుంభీకులు తెలిపారు.

## ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**– హలో విద్యార్థి చల్ల విజయనగరం పోస్టర్ల ఆవిష్కరణ**




కదిరి టౌన్, మేజర్ న్యూస్: ఈనెల 27 నుంచి 30వ తేదీ వరకు విజయనగరం లోని 49వ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభలను చేయాలని కోరుతూ గురువారం పట్టణంలోని సిపిఐ కార్యాలయం నందు గోడపత్రికలను నాయకులు విడుదల చేశారు. ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ ఉపా ధ్యక్షులు వేమయ్య యాదవ్, జిల్లా అధ్యక్షు డు శేష మహేంద్రా తో మాట్లాడుతూ కావాలని బ్రిటిష్ పాలకులను దేశం నుంచి తరిమికొట్టాలని లక్ష్యంతో స్వాతంత్ర సంగ్రామ పోరాటంలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం తెలిపారు. 49వ రాష్ట్ర మహాసభ లకు విజయనగరం వేదిక కానందుని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి లోకం ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యావ్యతరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఇచ్చిన హామీ మేరకు జీవో నెంబర్ 107 108 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. హాస్టల్ విద్యార్థులకు దాహప్రవేశం పెరిగిన ధరలకు మెస్ చార్జీలు 2500 పెంచాలని అన్నారు. విజయనగరంలో నాలుగు రోజులపాటు జరగనున్న మహాసభలలో చర్చించి భవిష్యత్ కార్యాచరణ చేపట్టడం జరుగుతుంది అని వివరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మధు నాయక్, రైతు సంఘం చౌడప్ప, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి గణేష్, ఉపాధ్యక్షుడు బన్ని, కోశాధికారి శ్రీకాంత్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు షాహిద్, మల్లి,విజయ్, సాయి, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## 9న విజయవాడలో వాలంటీర్ల ఆవేదన సదస్సుకు తరలిరండి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా రెండులక్షల అరవై వేల మంది మంది వాలంటీర్ల కు న్యాయం చేయాలని ఈ నెల 9న వాలంటీర్ల విజయవాడలో నిర్వహిస్తున్న వాలంటీర్ల ఆవేదన సదస్సుకు ఉమ్మడి జిల్లాల వాలంటీర్లు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ వాలంటీర్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఉమ నగర్లోని నీలం రాజశేఖరరెడ్డి భవన్లో సీపీఐ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల ముందు నారా చంద్రబాబు వాలంటీర్లకు ఇచ్చిన హామీని వాలంటీర్లకు న్యాయం చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగు నెలలు గడుస్తున్నా ,8 క్యాబినేట్ మీటింగ్స్ జరిగినా వాలంటీర్ల గురించి ఆలోచన చేయక పోవడం చర్చించక పోవడం బాధాకరమన్నారు. ఎన్నిక హామీల ప్రకారం రూ .10,000 గౌరవ వేతనం ఇవ్వాలని, బకాయి పడ్డ ఐదు నెలల గౌరవ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ వార్డు వాలంటీర్ల సమస్యలు పరిష్కరించాలని, గ్రామ వార్డు సచివాలయాల్లో వాలంటిర్స్ చేత అటెండెన్స్ అనేది క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. 9న విజయవాడలో వాలంటీర్ల ఆవేదన సదస్సుకు ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ తో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజాసంఘాల నాయకులు, న్యాయవాదులు పాల్గొని వాలంటీర్లకు మద్దతు తెలియజేస్తారని తెలిపారు. వాలంటీర్ల సమస్య పరిష్కారం కోసం వాలంటీర్లు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, మోహన్ కృష్ణ, వాలంటరీ శ్రీనివాస్, నందు పాల్గొన్నారు.

### విద్యుత్ దీప కాంతులతో ...

# పెన్నహోబిల క్షేత్రం

## హైమాస్ట్ విద్యుత్ దీపాల ఏర్పాటుకు భూమి పూజ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ పరిసరాలు ఇక నుంచి విద్యుత్ దీప కాంతులతో వెలిగిపోతాయని ఆలయ కార్యనిర్వాహణ అధికారి సాకే రమేష్ బాబు తెలిపారు. గురువారం ఉరవకొండ నుంచి ఆలయం మీదుగా వెళ్లే ప్రధాన బస్సు కూడలి వద్ద ఆలయ అధికారి ఆధ్వర్యంలో ఐమాక్స్ విద్యుత్ దీపస్తంభం ఏర్పాటుకు భూమి పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మయూరం బాలాజీ చార్యులు నాలుగు స్తంభాల మంటపం వద్ద విద్యుత్ స్తంభం ఏర్పాటుకు ప్రత్యేక పూజలు జరపగా, ఆలయ అధికారి నిర్మాణ పనులకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సాకే రమేష్ బాబు మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం ఐమాక్స్ విద్యుత్ దీపాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆలయ తిరువీధుల్లో ఉద్భవలక్ష్మి అమ్మవారి ఆలయం, ఉగ్ర నరసింహ స్వామి ప్రధాన కూడలి వద్ద మరో రెండు హైమాస్ట్ విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. త్వరలో ఆలయ పరిసర ప్రాంతాలన్నీ విద్యుత్ దీప కాంతులతో వెలుగులీనుతాయని, రాత్రి సమయాలల్లో సైతం భక్తాదులు నిర్భయంగా ఉండేందుకు అవకాశం ఉంటుందని గుర్తు చేశారు. రెండు మూడు రోజుల్లో ఐమాక్స్ విద్యుత్ స్తంభం ఏర్పాటు చేసి, అక్కడ ఆరు విద్యుత్ దీపాలు అమర్చనున్నట్లు తెలిపారు. మిగిలిన విద్యుత్ స్తంభాలు త్వరలోనే ఏర్పాటు చేస్తామన్నారు. ఐమాక్స్ విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు ఆలయ నిధులు ఖర్చు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భక్తులు గౌతం రెడ్డి, నాగేంద్ర, ఆలయ సిబ్బంది రామకృష్ణ, రాఘవేంద్ర, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

### కడప కౌన్సిల్ సమావేశంలో మేయర్ పక్కన కుర్చీ వేయాలనడం

# మేయర్‌ను అవమానించినట్లే

## నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇతర ప్రజాప్రతినిధుల హక్కులను కూడా కాల రాయాలని చూస్తున్నారని అనంతపురం నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం విమర్శించారు. గురువారం సాయంత్రం అనంతపురంలోని మేయర్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశంలో మేయర్ మాట్లాడుతూ కడప కౌన్సిల్ సమావేశంలో మేయర్ కూర్చున్న స్థానం వద్దకు వెళ్లి ఎమ్మెల్యే మాట్లాడిన తీరును పరిశీలిస్తుంటే రాష్ట్రంలో అంబేద్కర్ రచించిన రాజ్యాగం కొనసాగుతుందా లేక రెడ్బుక్ రాజ్యాంగం కొనసాగుతోందా అనే అనుమానం కలుగుతోందని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావే శాన్ని నిర్వహించారు. గత ఐదు నెలల కాలంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత హత్యలు, అత్యాచారాలు కక్ష సాధింపు చర్యలతో ప్రజలను ఇబ్బందులు గురిచేయడం కుట్రలు కుతంత్రాలతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం కడప కార్పొరేషన్ లోని కౌన్సిల్ సమావేశ హాలులో స్థానిక శాసన సభ్యురాలు మాధవి రెడ్డి వ్యవహరించిన తీరు సరైంది కాదన్నారు. రాజ్యాంగం ప్రజా ప్రతినిధులకు తమ హక్కులను వాటికి సంబంధించిన విధానాలను రూపొందిస్తే వాటిని పూర్తిగా విస్మరించి అధికారం ఉంది కదా అని తాను కూడా మేయర్ పక్కన కూర్చుంటానని మేయర్ పక్కనే తనకి కూడా కుర్చీ వేయాలనడం అత్యంత దారుణమని ధ్వజమెత్తారు. మేయర్ కౌన్సిల్ సమావేశానికి ప్రథమ పౌరుడిగా ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా వ్యవహరించడం కౌన్సిల్ ఆనవాయితీని పూర్తిగా విస్మరించిన శాసన సభ్యురాలు తనకున్న విధులను పూర్తిగా తప్పుదోవ పట్టించి మేయర్ హక్కులను తనకు కూడా కావాలనడం, దౌర్జన్యంగా మాట్లాడడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. మేయర్ పక్కనే తన సీటు వేయాలని డిమాండ్ చేయడం ఏంటని ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 40 సంవత్సరాల అనుభవం నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా చేశానని చట్టాలు న్యాయం గురించి తనకు తెలుసు అని పదే పదే చెబుతుంటారని మరి ఆయన పాలనలో వారి శాసనసభ్యులు వ్యవహరిస్తున్న తీరు అత్యంత దౌర్భాగ్యం అని ఆయన మండిపడ్డారు. ప్రజా సమస్యలను పక్కనపెట్టి కేవలం తమ అధికారాన్ని చలాయించాలని ఉద్దేశంతో రాద్ధాంతం చేశారన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులకు ప్రజాప్రతినిధులకు చట్టాలంటే కనీస గౌరవం కూడా లేదని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే ఎంపీ ఇతర ఉన్నత ప్రజాప్రతినిధులకు గౌరవం ఇవ్వాలనే ఉద్దేశంతో వారికి కౌన్సిల్ సమావేశంలో ఎక్స్ అఫీషియల్ మెంబర్లుగా తొలివరుసలో కూర్చునేందుకు అవకాశం కల్పిస్తారని దీనిని పూర్తిగా పక్కన పెట్టి మేయర్ పక్కన సీటు వేయాలని కోరడం రాజ్యాంగాన్ని పూర్తిగా అగౌరవపరచడమేనని తెలిపారు. దీని ద్వారా నగర ప్రథమ పౌరుడైన మేయర్ ను తీవ్ర అవమానం చేసినట్లేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం మేయర్ పక్కన కుర్చీ వేసుకుంటే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయా అని ప్రశ్నించారు. ప్రజా సమస్యలు కౌన్సిల్ సమావేశంలో వచ్చిన ప్రతి అంశాన్ని పరిశీలించి అధికారం మీదే ఉంది ముఖ్యమంత్రి మీరే ఉన్నారు వాటిని పరిష్కరించే దిశగా అడుగు వేయాల్సిన తరుణంలో కేవలం కుర్చీ మేయర్ పక్కన వేయాలంటూ రాద్ధాంతం చేయడం దారుణ మన్నారు. కౌన్సిల్ సమావేశంలో వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా ప్రజాప్రతినిధులు కృషి చేస్తే ప్రజలు వారిని చూసి హర్షిస్తారు అన్నారు. కుర్చీల కోసం కొట్లాడితే ప్రజలు వారికి తగిన బుద్ధి చెబుతారన్నారు. కౌన్సిల్ హాలులో మేయర్ కు సర్వాధికారాలు ఉంటాయన్నారు. ఎమ్మెల్యేల సీటు శాసనసభలో ఉంటుందని కౌన్సిల్ సమావేశంలో వారు కేవలం ఎక్స్ అఫీషియల్ మెంబర్గా మాత్రమే హాజరవుతారన్నారు. మేయర్ శాసనసభలో ఎమ్మెల్యే పక్కన కూర్చుంటానంటే ఎలా ఉంటుందో ఇది కూడా అలాగే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఇక్కడే కాదు మరి ఎక్కడైనా సీఎంతో పైనున్న వారిపై తనకు కూడా అక్కడే కుర్చీ వేయాలని రాద్ధాంతం చేసినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదన్నారు. ఏదైనా గౌరవం ఇప్పించుకోవాలే గాని గౌరవం కోసం రాద్ధాంతం చేయడం ఎమ్మెల్యే స్థాయిలో ఉన్న ఆమెకు తగదని హితవు పలికారు.

## వయోజన విద్యపై శిక్షణ తరగతులు



**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక వెలుగు కార్యాలయం లో గురువారం వయోజన విద్య అభ్యసించేందుకు వాలంటరీ లను ఏర్పాటు చేసి వారికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ఎంపీడీవో రెడ్డప్ప మాట్లాడుతూ అందరికీ విద్యనందించాలన్న ఉద్దేశంతో 15 సంవత్సరాలు నిండిన చదువు రాని, చదువు మానేసిన మహిళలు, పురుషులకు చదువు చెప్పడానికి 10 మందికి ఒక్క వలెంటర్ టీచర్ ను నియమించి వారి ద్వారా విద్యను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ వెంకటనారాయణ, నల్లచెరువు ప్రాజెక్టు సిడిపిఓ గంగర త్నమ్మ, ఇన్చార్జ్ ఎంపీడీవో రెడ్డప్ప ఈవోపీఆర్డి రాజశేఖర్, ఏపిఎం జయంతి, ఎంఈఓ -2 కళ్యాణి, ఐసిడిఎస్ సూపర్వై జర్ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభల గోడపత్రికలు విడుదల




**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** విజయనగరం జిల్లాలో ఈ నెల 27 నుండి 30 వరకు మూడు రోజులు జరగబోయే ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పట్టణంలో ఎక్సైజ్ సీఐ లక్ష్మి దుర్గయ్య చేతుల మీదుగా గోడ పత్రికలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నరసింహమూర్తి, నియోజకవర్గ కోశాధికారి పవన్, పట్టణ కార్యదర్శి గోపి, పట్టణ నాయకులు జహీద్, నూర్, అమీన్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## సీహెచ్సీకి సర్జికల్ సామగ్రి వితరణ

**పామిడి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్కు సత్యసాయి సేవా సమితి గురువారం సర్జికల్ సామాగ్రిని వితరణ చేశారు. దాదాపు రూ.20వేలు విలువ గల ఆపరేషన్ పరికరాలను ఆ సమితి అధ్యక్షులు కే విశ్వనాథ్ సీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ శివ కార్తీక్ రెడ్డి. అందజేశారు. ఆసుపత్రిలో వైద్య సేవలపై వారు హర్షం వ్యక్తంచేశారు. నిరుపేదలకు మరిన్ని వైద్య సేవలందించేందుకు తమవంతు సాయంగా ఈ సామాగ్రిని అందజేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నారాయణమూర్తి, వాసవి మాతృ మండలి అధ్యక్షురాలు కే రాజేశ్వరి, సత్యసాయి సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశిత ధరలకే ఎరువులు, పురుగు మందులు అమ్మాలి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే ఫర్టిలైజర్ యజమానులు ఎరువులు, పురుగుమందులు, విత్తనాలను రైతులకు అమ్మాలని, అధిక ధరలకు విక్రయాలు జరిపి రైతులను మోసగిస్తే కఠిన చర్యలు తప్పవని గుత్తి ఏడిఏ వెంకట రాముడు హెచ్చరించారు. గురువారం మండలంలోని పలు ఎరువుల దుకాణాలను ఏడిఏ వెంకటరాముడు ఉరవకొండ మండల వ్యవసాయ అధికారి శు భకర్ తో కలిసి తనిఖీ చేశారు. ఇందులో భాగంగా అమ్మకాల మధ్య తేడాలను గుర్తించి యజమానులను మందలించారు. ఫర్టిలైజర్ అమ్మకాలకు ఆన్లైన్ అమ్మకాలకు తేడా రాకుండా చూసుకోవాలని దుకాణ యజమానులను హెచ్చరించారు.ఇలాంటివి మళ్ళీ పునరావృతం అయితే యాజమానుల పై చటటరీత్య చర్యలు తీసుకుంటామన్నారు. అమ్మిన ప్రతి వస్తువుకు వినియోగదారుడికి కచ్చితంగా బిల్లులు ఇవ్వాలని ,రైతులు కూడా కొనిన ప్రతి వస్తువుకు బిల్లు తీసుకోవాలని సూచించారు.

### డాక్టర్ అంబేద్కర్ బాలికల గురుకులంలో..

# అభివృద్ధి పనులకు భూమి పూజ

## రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావులకేశవ్ కృషితో ఉపాధి నిధులు మంజూరు



**ఉరవకొండ, మేజర్ న్యూసఽ :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో అభివృద్ధి పనులకు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి కృషితో పెద్ద ఎత్తున ఉపాధి హామీ పథకం నుంచి నిధులు మంజూరైనట్లు తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు రేగాటి నాగరాజు, పార్టీ మండల కన్వీనర్ విజయభాస్కర్, పట్టణ అధ్యక్షులు ఎం. రామాంజనేయులు, ప్యారం కేశవానంద, మాజీ వైస్ ఎంపీపీ పెద్దకోట్ల రాజేష్, మండల పార్టీ కార్యదర్శి జంగడి గోవిందు తెలిపారు. గురువారం ఉపాధి ఏపీవో విమల గురుకులం ప్రిన్సిపల్, పార్టీ నాయకులతో కలిసి మంజూరైన అభివృద్ధి పనులకు భూమి పూజలు నిర్వహించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఖోఖో, కబాడీ, రన్నింగ్ రేస్, వాలీబాల్ కోర్టు తదితర అభివృద్ధి పనులకు నిధులు మంజూరు అయినట్లు ఏపీఓ విమల చెప్పారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆయన సోదరులు పయ్యావుల శ్రీనివాసులకు పాఠశాల సిబ్బంది ధన్యవాదములు తెలిపారు. నాయకులు మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడల్లో రాణించే తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని విద్యార్థులకు విద్యార్థినులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల పునరుద్ధరణ హర్షనీయం

## – కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన దళిత సైన్యం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ ముత్యాలు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వంలో నిర్వీర్యమైన ఎస్సీ కార్పొరేషన్ కు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సబ్సిడీ రుణాల పునరుద్ధరణ చేయడం హర్షనీయమని దళిత సైన్యం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ ముత్యాలు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కూటమి ప్రభుత్వం రూ. 50,000 నుండి రూ.3 మూడు లక్షల వరకు సబ్సిడీతో డ్వాక్రా సంఘాలులోని ఎస్సీ మహిళలకు స్వయం ఉపాధి రుణాలు ఇవ్వాలని ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసి, త్వరలోనే అర్హులను ఎంపిక చేయడానికి ప్రభుత్వం సిద్ధం కావడం సంతోషకరమన్నారు. గత ఐదేళ్లలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎస్సీ లో నిరుద్యోగ యువతీ, యువకులకు ఒక్క సబ్సిడీ రుణం కూడా మంజూరు చేయలేదని, దళిత సంఘాలకు అనేకమార్లు అప్పటి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ఎలాంటి ఫలితం లేదన్నారు.దీంతో ఉపాధి లేక యువత పట్టణాలకు వలసలు వెళ్లి దుర్భర జీవితాలను గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు కూటమి పార్టీ నాయకులు, ముఖ్యంగా రాప్తాడు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ కూటమి ప్రభుత్వం అధికారంలోకొస్తే ఎస్సీ, ఎస్టీలకు సబ్సిడీ రుణాలను పునరుద్ధరిస్తామని ఎన్నికల ప్రచారంలో చెప్పారని, ఆ మేరకు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సబ్సిడీ పథకాలను పునరుద్ధరించడం ఎస్సీ, ఎస్టీల సంక్షేమంపై ఉన్న చిత్తశుద్ధిని మరోసారి నిరూపించుకుందని కొనియాడారు. సబ్సిడీ రుణాలకు పునరుద్ధరించడం పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు ఏపీ ముత్యాలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మైనార్టీ గురుకుల పాఠశాలకు సొంత భవనాలు నిర్మించాలి

## – పిడిఎస్ యూ జిల్లా కార్యదర్శి వీరేంద్ర ప్రసాద్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** జిల్లా మైనార్టీ గురుకుల పాఠశాలకు సొంత భవనం నిర్మించి విద్యార్థులందరికీ మెరుగైన సదుపాయాలు కల్పించాలని పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి వీరేంద్ర ప్రసాద్ డిమాండ్ చేశారు. గురువారం గార్లదిన్నె సమీపంలోని మైనార్టీ గురుకుల పాఠశాలను పిడిఎస్యు నాయకులు సందర్శించి విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను పరిశీలించారు. వీరేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. మైనారిటీ గురుకుల పాఠశాల మొదటగా ఒక అద్దె భవనంలో మూడో రోడ్డు లో ఉండేదని, భవనం మరమ్మత్తుల నిమిత్తం దీనిని 2016 సంవత్సరంలో గార్లదిన్నె సమీపంలోని జూనియర్ కళాశాల లోకి మార్చారని తెలిపారు. ఈ గురుకుల పాఠశాలలో 440 మంది విద్యార్థులు విద్యని అభ్యసిస్తున్నారని, వీరికి కేవలం 12 గదులు మాత్రమే ఉన్నాయని, కనీసం వంట వండుకోవడానికి అదనపు గది కానీ, విద్యార్థులకు నిలబడి తినడానికి కూడా లేకపోవడం వల్ల భోజనం చేయాలన్న భోజనం తినాలన్నా ఆరుబయటే, ఎండాకాలము లేదా వర్షాకాలము భోజనం చేయాలంటే చాలా ఇబ్బంది పడుతున్నారానీ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో టిడిపి ప్రభుత్వం రూ. 17 కోట్ల రూపాయలను కేటాయించిందని పత్రికల్లో వచ్చిందని, ఇంతవరకు ఆచరణలో అమలు కాలేదని తెలిపారు. ప్రస్తుతం గార్లదిన్నెలో మైనార్టీ విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, జిల్లా కలెక్టర్ స్పందించి ఇక్కడ విద్యార్థులు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సొంత భవనం నిర్మాణానికి నిధులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు కోశాధికారి బండారు శంకర్, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

## – ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లింగన్న



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రతి తల్లి తమ బిడ్డ ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రభుత్వాసుపత్రి సూపరెండెంట్ డాక్టర్ లింగన్న, గైనకాలజిస్ట్ డాక్టర్ బాబా బుడెన్, చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ అఫ్తాబ్ పేర్కొన్నారు. తల్లి తప్పని సరిగా బిడ్డ పుట్టిన వెంటనే పాలు పట్టాలన్నారు. గురువారం స్థానిక జిల్లా స్థాయి ప్రభుత్వ ఆసుపత్రిలో న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ శిశు ఆరోగ్య సంరక్షణ దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిడ్డ పుట్టిన తర్వాత గంటలోపు తల్లిలో ఉత్పత్తి అయ్యే ముర్రుపాలలో వ్యాధి నిరోధకశక్తి అధికంగా ఉంటుందన్నారు. తప్పని సరిగా బిడ్డ పుట్టిన గంటలోపు తల్లి పాలు ఇవ్వాలన్నారు. అదే విధంగా బిడ్డకు ఆరు నెలల వరకు తప్పనిసరిగా అదేవిధంగా బిడ్డకు ఆరు నెలల వరకు ఖచ్చితంగా తల్లిపాలు ఇవ్వాలన్నారు. తద్వారా తల్లి,బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉంటారని చెప్పారు. తల్లి బిడ్డకు సక్రమంగా పాలు పట్టడం వల్ల తల్లికి కూడా ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తవన్నారు. ఆరు నెలల అనంతరం తల్లిపాలతో పాటు ఇంట్లో వండిన అదనపు ఆహారాన్ని ఇవ్వాలన్నారు. పోత పాలు, రసాయనిక ఆహార పదార్థాలను ఇవ్వడం వల్ల పిల్లల ఆరోగ్యం దెబ్బతింటుందని పేర్కొన్నారు. మహిళలు గర్భవతిగా ఉన్నప్పుడు పౌష్టికాహారాన్ని తీసుకోవడం వల్ల బిడ్డ ఆరోగ్యంగా ఎదగడానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రతి గర్భవతి అందుబాటులో ఉన్న ప్రకృతి సిద్ధంగా లభించే పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. ప్రసవం తర్వాత కూడా మూఢనమ్మకాలను విడనాడి సరైన పౌష్టికాహారాన్ని తీసుకుంటే బిడ్డకు అవసరమైన పాలు ఇవ్వడానికి అవకాశం ఉంటుందన్నారు. భవిష్యత్తు సమాజానికి ఆరోగ్యవంతమైన యువతను అందించాలన్న ఉద్దేశంతోనే ఈ న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేయడం అభినందనీయ మన్నారు. అనంతరం పౌష్టికాహారానికి సంబంధించిన లోగోను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి నర్సింగ్ సూపరింటెండెంట్ ఓబుళమ్మ, సుశీల, న్యాయవాదులు కళావతి, నవేరా, సంతోషి కుమారి, పార్వతి, భాగ్య, హబ్సా, లోక్ అదాలత్ శారద తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

## – 20.570 నగదు స్వాధీనం – రెండు ద్విచక్ర వాహనాలు, 7 సెల్ ఫోన్లు సీజ్

నల్లచెరువు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని కే పూలకుంట శివారులో రాబడిన సమాచారం మేరకు పేకాట స్థావరంపై స్థానిక ఎస్సై మక్బుల్ భాష తన సిబ్బందితో దాడులను నిర్వహించారు. పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపు లోకి తీసుకొని 20,570నగదు, రెండు ద్విచక్ర వాహనాలు, ఏడు చరావానీలు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేశామన్నారు. మండలంలో అసాం ఘిక కార్యక్రమాలు ఎక్కడ జరిగిన తమ దృష్టికి తేవాలని వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది ఎస్సై తెలిపారు.



# ట్రాఫిక్ పట్ల క్రమశిక్షణ, చైతన్యం ఉండాలి

## – సిఐ శ్యామారావు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: ప్రతి ఇంటా వారి ఉపాధి, అవసరాల నిమిత్తం వాహనాలు కలిగి ఉండడం సాధారణమని, దుకాణాలు రహదారులు వీధుల లో వాటిని పార్కు చేసే సమయంలో ట్రాఫిక్ రూల్స్ ను అనుసరించాలని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కలిగి ఉండాలని, ఇతరులకు తెలియజేసే చైతన్యం కలిగి ఉండా లని గురువారం ఉదయం జాతీయ రహదారిపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నానాటికి పెరిగిపోతున్న ట్రాఫిక్ కారణంగా పాదాచారులు ప్రయాణికులు, ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రహదారి, వీధులలో ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా వాహనా లను నిలవాలన్నారు. తోపుడు బండ్లు, చిరు వ్యాపారులు ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా జీవనో పాధి పొందాలన్నారు. తాము ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ వాటిని అతిక్రమించే వారిని ప్రశ్నించాలన్నారు. పెడచెవిన పెట్టి వారి గురించి తమకు సమాచారం అందించాలన్నారు. సామర్థ్యా నికి మించి వాహనాలలో ప్రయాణించిన ప్రమాదాలకు గురి అయ్యే అవకాశం ఉందని అటువంటి వాటిని ప్రజలు ప్రోత్సా హించరాదన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కలిగి ప్రజలు ఇబ్బం దులు పడకుండా వాటిని ఆచరించాల న్నారు. ఇతరులకు మార్గదర్శకులుగా నిలవాలన్నారు. అధిక సామర్థ్యంతో ప్రజలను రవాణా చేసిన, అధిక లోడుతో వెళ్తున్న వాహనాల పైన చర్యలు తీసుకుంటా మన్నారు. రహదారిపై ప్రజలు గుంపులుగా చేరిన ప్రమాదాలు, ట్రాఫిక్కు అంతరాయం సంభవించే అవకాశం ఉందన్నారు. ప్రయాణికుల చేరవేసి బస్సు లు, నిత్యవసర వస్తువులను తరలించే వాహనాలు ట్రాఫిక్కు అంతరాయం లేకుండా చూడాలన్నారు. ఏదై నా సమస్య ఎదురైనా తమ దృష్టికి తీసుకొని రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఇస్మాయిల్ సిబ్బంది పాల్గొన్నారు .

# జాతీయస్థాయి సాఫ్ట్ టెన్నిస్ పోటీలకు తాడిమర్రి సంహిత ఎంపిక




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పరిధిలోని స్థానిక సెంట్రల్ స్కూల్ కు చెందిన ఏడో తరగతి విద్యార్థిని తాడిమర్రి సంహిత జాతీయ స్థాయి సాఫ్ట్ టెన్నిస్ పోటీలకు ఎంపికైంది. ఈనెల 3 నుండి 4 వరకు వైఎస్ఆర్ కడప జిల్లా పులివెందులలో నిర్వహించిన 68 వ రాష్ట్రస్థాయి ఏపీ స్కూల్ గేమ్స్ అండర్ – 14 సాఫ్ట్ టెన్నిస్ పోటీల్లో అద్భుత ప్రదర్శన చేసి తృతీ య స్థానం సంపాదించింది .దీంతో తాడిమర్రి సంహిత జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు ఎస్ జి ఎఫ్ సెక్రటరీ సుగుణమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చేనెల మధ్యప్రదేశ్‌లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననుంది.

# మున్సిపల్ కార్మికులకు ఇళ్లస్థలాలు కేటాయించాలి..

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ కు వినతిపత్రం సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ ఆధ్వర్యంలో కార్మికులు గురువారం వినతిపత్రం అందజేయడం అందజేశారు. ఈ సందర్భంగా రాంభూపాల్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ఇల్లు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, ఇప్పటికే మున్సిపల్ కార్మికులు బుక్కరాయసముద్రం దేవరకొండ పక్కన కొండగుట్టలను శుభ్రం చేసుకుని అక్కడ గుడిసెలు వెయ్యడం జరిగిందని, ఆ స్థలాన్ని మున్సిపల్ కార్మికులకు కేటాయించి ఇల్లు ఇళ్ల స్థలాలుగా మంజూరు చేయాలని కోరారు. నగర ప్రజలకు అనుగుణంగా నగరపాలక సంస్థలో కార్మికుల సంఖ్య పెంచి 1500 మంది కార్మికులు పనిచేసే చోట కేవలం 600 పై చిలుకుగా విధులు నిర్వహిస్తున్నారని, ఇప్పటికైనా ఉన్న కార్మికులకు పనిభారం తగ్గించి వారి ఆరోగ్యం పట్ల మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఇప్పటికే అనంతపురం నగరపాలక సంస్థ అవినీతితో అక్రమాలతో నిండిపోయిందని ,నగరపాలక సంస్థలో కూడా తమరు జోక్యం చేసుకొని అవినీతికి అక్రమాలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. అనంతపురం శాసనసభ్యులు ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర కుమార్ సిపిఎంపట్టణ కార్యదర్శి రామిరెడ్డి, నాయకులు వెంకటనారాయణ, ముత్తుజ , కే నాగభూషణ, ఏటీఎం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని అఖిల భారత విద్యార్థి బ్లాక్, విద్యార్థి నిరుద్యోగ ఐక్యవేదిక విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ను గురువారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిల భారత విద్యార్థి బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వి, విద్యార్థి నిరుద్యోగ ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నవరం వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజనం పథకం లేక విద్యార్థులు ఆకలితో అలమటిస్తున్న పరిస్థితి ఏర్పడింది అన్నారు. విద్యార్థులు ఆకలి కేకలు భరించలేక విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారన్నారు. త్వరలో జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లోఎమ్మెల్యేలు, ప్రభుత్వజూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యేలు ప్రస్తావించాలని విద్యారంగా సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించేందుకు ప్రయత్నం చేయాలని ఎమ్మెల్యేను కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన ధర్నా కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నేతలు లక్ష్మీపతి నాయక్, మధు చౌదరి, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి గ్రామ సభలు

నల్లచెరువు, మేజర్ న్యూస్ :మండల వ్యాప్తంగా నేటి నుండి గ్రామ సచివాలయల్లో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ రవి కుమార్ పేర్కొన్నారు. నేడు (8న) అల్లుగుండు, 12 న కె.పూలకుంట, 13న ఎస్ .మొలకలపల్లి, 14న మద్దిమడుగు, 15న తవళం మర్రి,19 న పంతుల చెరువు, 20న ఉబిచెర్ల, 21న ఓరువాయి, 22న పి.కొత్త పల్లి, 26న తలమర్ల వాండ్ల పల్లి, 27న నల్లచెరువు లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎటువంటి సమస్యలున్న అధికారుల దృష్టికి తీసుకురావాలని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రజలకు సచివాలయ ఉద్యోగులు అందు బాటులో ఉండాలి : ఎంపీపీ



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ సేవలు అందించడా నికి ఏర్పాటు చేసిన సచివాలయంలో సంబంధిత సిబ్బంది అందుబా టులో ఉండాలని, అర్జీదారుల సమస్యల తక్షణ పరిష్కారానికి కృషి చేయాలని ఎంపీపీ ఆదినా రాయణ యాదవ్ సూచించారు. గురువారం మండల పరిధిలోని సంకేపల్లి గ్రామ సచివాలయాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు స్థానిక సచివాలయంలో అందిస్తున్న సేవలను, ఫిర్యాదుల నమోదు వాటి పరిష్కారానికి చేపడుతున్న చర్యల గురించి పరిశీలించారు, సచివాలయానికి వచ్చి ప్రజలకు సిబ్బంది సంబంధిత పనివేళలో అందుబాటులో ఉండాలని, కార్యాలయంలో అందుబాటు లో లేకున్నా వాటికి సంబంధించిన వివరాలు కార్యాలయంలో సిబ్బందికి తెలియజేయాలన్నారు. సచివాలయాల పని వేలలో సిబ్బంది అందుబాటులో ఉన్నారా? ప్రతిరోజు అందరూ హాజరవుతున్నారా? అని ఆరా తీశారు. అనంతరం హాజరు పట్టిని పరిశీలించి సర్వే హాజరు నమోదు చేయకపోవడానికి గుర్తించి విధులకు సక్రమంగా హాజరు కావాలని ఫోన్ లో ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం హెల్త్ సెంటర్ ను పరిశీలించి ప్రతిరోజు ఎందరో రోగులు వైద్యసాయం కోసం వస్తున్నారు వారికి సరిపడా వైద్యసాయం మందులు అందుబాటులో ఉన్నాయని సిబ్బందిని నుండి వివరాలు సేకరించారు. రోగులకు మెరుగైన వైద్య సహాయం అందించా లన్నారు.

## కర్నాటక మద్యం స్వాధీనం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : కర్నాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ సత్యనారాయణ తెలిపారు. అనంతపురం ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్, అనంతపురం పరిధిలో ఆత్మకూరు మండలం మదిగుబ్బ క్రాస్ వద్ద సనప గ్రామానికి చెందిన కొండపల్లి శినప్ప మరియు కొండపల్లి బోయ పోతన్న అను ఇద్దరు వ్యక్తులు 576 టెట్రా ప్యాకెట్లు (90ml) కర్ణాటక మద్యం కలిగి ఉండడంతో వారిని అరెస్టు చేసే క్రమంలో బోయ పోతున్న అనే వ్యక్తి పారిపోవడంతో కొండపల్లి శీనప్ప అరెస్ట్ చేయడం జరిగింది. పారిపోయిన బోయ పోతన్నను త్వరలోనే అరెస్టు చేస్తాం. అరెస్టు చేసిన వ్యక్తిని రిమాండ్ పంపించడం జరిగింది. ఈ దాడుల్లో ఎస్.ఐ. కృష్ణారెడ్డి, జయనరసింహ కానిస్టేబుల్ కృష్ణ నాయక్, రమేష్ మరియు నరసింహ నాయక్ పాల్గొన్నారు.




## నిర్బంధ ఉపాధ్యాయ శిక్షణను రద్దు చేయండి : ఎస్టియు



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న ఎఫ్ఎల్ఎన్, లీడర్షిప్ శిక్షణ తరగ తులను తక్షణం రద్దుచేసి నాన్ రెసిడెన్షియల్ పద్ధతిలో వేసవి సెలవుల్లో శిక్షణా తరగతులు నిర్వహించాలని ఎస్టియు జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులను బోధనకు దూరం చేస్తూ తీవ్ర మానసిక ఒత్తిడి మధ్య నిర్వహిస్తున్న రెసిడెన్షియల్ శిక్షణా తరగతులలో పశ్చిమగోదావరి జిల్లా కు చెందిన ఉపాధ్యాయుడు మానసిక ఒత్తిడి భరించలేక ప్రాణాలు వదలడం బాధాకరమన్నారు. పాఠశాలలో రోజు రోజుకు వివిధ రకాల బోధనేతర పనులతో ఉపాధ్యాయులు సతమతమవుతూ కృంగిపోతు న్నారు. యాప్ ల గోల ఒకవైపు మరోవైపు పాఠశాలలో విద్యార్థులకు అపార్ ఐడీలు సృష్టించమని, ఆధార్ అప్డేషన్ చేయమని, పదవ తరగతి విద్యార్థులకు నామి నల్ రోల్ తయారు చేయమని, ఎఫ్ఏ2 పరీక్షలను నిర్వహించమని, నవంబర్ 14న మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ జరపాలని ఉపాధ్యా యులపై తీవ్ర ఒత్తిడి తీసుకురావడం అన్యాయం అన్నారు. ప్రతిరోజు ఆధార్ అప్డేట్ స్టేటస్ తెలుపమని, వెబెక్స్ మీటింగ్ పెడుతూ బోధనకు దూరం చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఇన్ని ఒత్తిడి మధ్య రెసిడెన్షియల్ శిక్షణ పేరుతో అరకొర వసతులు కలిగిన మారుమూల శిక్షణ కేంద్రాలలో వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉంచకుండా నిర్బంధించి ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం సమంజసం కాదని తెలిపారు. వయసు పైబడిన, అనారోగ్య సమస్యలు దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న ఉపాధ్యాయులు, మహిళలు, చంటి పిల్లలు కలిగిన ఉపాధ్యాయులు శిక్షణ కేంద్రాలలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే శిక్షణలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో బోధనేతర కార్యక్రమాలు రద్దుచేసి ఉపాధ్యాయులను బోధనకు పరిమితం చేయాలని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న శిక్షణా తరగతులను నిరవధికంగా వాయిదా వేసి, వేసవి సెలవుల్లో నాన్ రెసిడెన్షియల్ శిక్షణా తరగతులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు రామాంజులు యాదవ్, జిల్లా కౌన్సిలర్ రమణా నాయక్, శివయ్య, సందీప్, గోవర్ధన్ రెడ్డి, వెంకట రమణారెడ్డి, రహీం ,రామ్మోహన్, లాలూ సాబ్, షఫీ, ముషీర్ అహ్మద్, సుదర్శన్ గోపాల్, రమణయ్య, ముబారక్ అలీ ఖాన్, వరలక్ష్మి ,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆర్డీవోను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అనంతపురం అది ఒక నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కేశవ నాయుడును ఎమ్మార్పీఎస్, ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బి.సి.ఆర్.దాస్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిసిఆర్ దాస్ మాట్లాడుతూ అనంతపురం రూరల్ కురుగుంట గ్రామంలో 2010లో సర్వే నంబర్ 41/1 , 41/3 లో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు 278 మందికి ప్రభుత్వం పట్టాలిచ్చినం దున పక్కా గృహాలు నిర్మించడానికి రూ. 3,30, 300 రాప్తాడు కెనరా బ్యాంకులో డిపాజిట్ చేశామని తెలిపారు. ఈ ప్రక్రియ ఆలస్యం కావడంతో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు పట్టాలి ఇచ్చిన స్థలానికి అప్పటి సర్వే ఉన్నతాధికారుల ఒత్తిడితో సబ్ డివిజన్ మార్చి వైసిపి కన్వీనర్, రియల్ ఎస్టేట్ వ్యాపారి అయిన మాదన్న వాళ్లకు చేశారని,నిజంగా అది సర్వే నంబర్ 41/1 మాత్రం మార్చలేదని, మిగిలిన వాటి పై సర్వేయర్ సబ్ డివిజన్ మార్చి ఈ ఐదు సంవత్సరాలు నరకం చూపించారని తెలిపారు. ఈ విషయం రాప్తాడు ఎమ్మెల్యే సునీతమ్మ, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని వివరించారు. ఎమ్మార్పీఎస్ కార్యకర్తల కేటాయించిన ఇళ్ల స్థలాలు వారికే దక్కేలా చూడాలని ఆర్డీవోను వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఎన్ కుంట సూరి, జేసి శేఖర్ ,గుడిసి రామాంజి, సప్లయర్ శివ, వీడియో శివ, దొడ్డప్ప, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి, తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మెలే ప్రత్యేక సమావేశం

శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండల కేంద్రంలోని కమ్యూనిటీ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అధ్యక్షతన గురువారం నిర్వహించడం జరిగింది.కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ గా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ ని ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యులు,మెడికల్ ఆఫీసర్, తదితరులు పాల్గొనడం జరిగింది. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ, వీఆర్వోలతో ,సిబ్బందితో ఎమ్మెల్యే ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణిశ్రీ మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురైన భూములు గుర్తించాలని సూచించారు.రెవెన్యూ ఉద్యోగుల సుమస్యలను ఉద్యోగులను అడిగి తెలుసుకున్నారు.ఈకార్యక్రమంలో తహశీల్దార్ బ్రహ్మయ్య,ఎంపీడీఓ నిర్మలా కుమారి టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## బీటీ రోడ్ నిర్మాణానికి భూమిపూజ



హిందూపురం మేజర్ న్యూస్: రూరల్ మండల పరిధిలోని కిరికెర పంచాయతీ బసవనపల్లి నుండి కోటిపి రోడ్డు లోని లయోలా స్కూల్ కు వెళ్లే రహదారి నిర్మాణానికి గురువారం భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా టిడిపి నాయకులు కార్యకర్తల సమక్షంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్రబాబు, పీఏ బాలాజీ లు 1 కోటి రూపాయలతో తలపెట్టిన బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేంద్ర బాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఎంతో దృఢ సంకల్పంతో పట్టణ గ్రామీణ ప్రాంతాలలో సిమెంట్ రోడ్లు, బీటీ రోడ్లు నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఆయా ప్రాంతాలకు వెళ్లడానికి రహదారులు లేక పోవడంతో ప్రజల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అలాంటి వాటిని గుర్తించి రహదారులు నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సారథ్యంలో హిందూపురం నియోజకవర్గం అన్నింటిలో ఆదర్శంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎన్.బి.కె. రాము, నాయకులు మదన గోపాల్ రెడ్డి, ఆంజనేయులు, ప్రకాష్ ,అంజి ,ముస్తఫా, బసప్ప, పూజారి రవి, మల్లికార్జున, నారాయణప్ప, ఆచారి తదితరులు పాల్గొన్నారు.



# రాత్రి వేళల్లో కారణం లేకుండా రోడ్లపై తిరగవద్దు..

**– డీఎస్పీ మహేష్**

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ రత్న ఆదేశాల మేరకు శాంతి భద్రతల పరిరక్షణ కోసం పట్టణంలో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటున్నట్లు హిందూపురం డి.ఎస్.పి కేవీ మహేష్ తెలిపారు. గురువారం తన ఛాంబర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐలు ఆంజనేయులు, అబ్దుల్ కరీం, రాజగోపాల్ నాయుడులతో కలిసి డిఎస్పీ మాట్లాడారు. నేరాలను నియంత్రించా లన్న లక్ష్యంతో హిందూపురం సర్కిల్ పరిధిలో రాత్రి 10 గం.ల తర్వాత సరైన కారణం లేకుండా ఎవరు రోడ్లపై ఉండరా దన్నారు. ఈ నెల 11 నుంచి ఈ నిబంధనను అమలు చేస్తున్నామని తెలిపారు. హెూటళ్లు, రెస్టారెంట్లు, దుకాణాలు తది తర కమర్షియల్ షాపులు ప్రతి రోజు రాత్రి 10గంటల కల్లా బంద్ చేయాలన్నారు. అత్యవసర సేవలకు సంబంధించిన హాస్పిటళ్లు, మందుల షాపులు వంటి వాటికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. ప్రభుత్వ అనుమతి వున్న బార్ అండ్ రెస్టారెంట్లు మాత్రమే రాత్రి 11 గం.ల దాకా నిర్వహించుకోవ చ్చన్నారు. ముఖ్యంగా హస్నాబాద్ వంటి ప్రాంతాల్లో రాత్రి 12 గం.ల దాకా షాపుల్లో సిగరెట్లు, గుట్కా అమ్ముతున్నట్లు తమకు సమాచారం అందిందన్నారు. అలాంటి షాపుల నిర్వాహకులు ఈ నెల 11 రాత్రి నుంచి పోలీసుల సూచనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు, సైలెన్సర్లు తీసేసిన అటువంటి వాహనాలను సీజ్ చేస్తామన్నారు. పట్టణంలో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రజలు, వ్యాపారులు పోలీసు శాఖకు సహకరిం చాలని డిఎస్పి మహేష్ విజ్ఞప్తి చేశారు.